## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:36 | శుక్రవారం ,ఆగస్ట్ 29, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఏడేళ్ల తర్వాత చైనాకు మోదీ..

# ఇక అమెరికాకు మామూలుగా ఉండదు..

- ఈ నెల 31న ప్రధాని మోదీ చైనా వెళ్లనున్నారు.
- సెప్టెంబర్ 1న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ కానున్నారు.
- షాంగై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) సమిట్‌లో ఆయన పాల్గొంటారు.
- రష్యాతో చమురు వ్యాపారం కారణంగా భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై 50 శాతం సుంకాలు విధించారు.
- ఈ పర్యటనలో అమెరికా సుంకాలు, సరిహద్దు వివాదాలు వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి.




2018లో జరిగిన ఇన్‌ఫార్మల్ సమిట్‌కు మోదీ వెళ్లారు. వూహాన్‌లో చైనా అధ్యక్షుడితో భేటీ అయ్యారు. తర్వాతి కాలంలో రెండు దేశాల మధ్య సరిహద్దుల గొడవల వల్ల సంబంధాలు బాగా దెబ్బతిన్నాయి.

ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటన తేదీ ఖరారు అయింది. ఈనెల 31వ తేదీన ఆయన చైనా వెళ్లనున్నారు. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశాలు జరపనున్నారు. అంతేకాదు.. సెప్టెంబర్ 1వ తేదీన రష్యా అధ్యక్షుడు వ్లాదమిర్ పుతిన్‌తోనూ ఆయన భేటీ కానున్నారు. షాంగై కోఆపరేషన్ ఆర్గనైజేషన్(ఎస్‌సీఓ) సమిట్‌లో పాల్గొననున్నారు. ప్రపంచం దృష్టంతా మోదీ.. చైనా పర్యటనపైనే పడింది. రష్యాతో చమురు వ్యాపారాల కారణంగా అమెరికా దారుణమైన రీతిలో టారిఫ్‌లు విధించింది.

భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై ఏకంగా 50 శాతం టారిఫ్‌లు విధించింది. దీంతో ఇండియా వ్యాపారం మెల్లమెల్లగా దెబ్బతింటూ వస్తోంది. మరోవైపు చైనాపైనా అమెరికా భారీ స్థాయిలో టారిఫ్‌లు విధించింది. ఇలా అమెరికా కారణంగా భారీఎత్తున వ్యాపారాలు నష్టపోయిన భారత్, చైనాలు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాయన్నది ఆసక్తికరంగా మారింది. దానికి తోడు దాదాపు ఏడేళ్ల తర్వాత ప్రధాని మోదీ చైనా వెళుతున్నారు. చైనా అధ్యక్షుడ్ని కలవబోతున్నారు.

2018లో జరిగిన ఇన్‌ఫార్మల్ సమిట్‌కు మోదీ వెళ్లారు. వూహాన్‌లో చైనా అధ్యక్షుడితో భేటీ అయ్యారు. తర్వాతి కాలంలో రెండు దేశాల మధ్య సరిహద్దుల గొడవల వల్ల సంబంధాలు బాగా దెబ్బతిన్నాయి. రెండు దేశాల నేతలు బయట కలవటం తప్ప.. చైనాకు మోదీ వెళ్లింది లేదు. అమెరికాతో టారిఫ్ వార్ నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. రెండు దేశాల నేతలు సరిహద్దుల గొడవలు, యూఎస్ టారీఫ్‌లతోపాటు మరికొన్ని కీలక విషయాలపై చర్చించనున్నారు.

## ఏపీలో వర్షాలు..

### అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి:



అమరావతి: బంగాళాఖాతంలో అల్పపీడనంతో ఏపీ వ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. పేజి 2లో ▶

## గత ప్రభుత్వం రూ.400 కోట్లు ఖర్చు చేయలేక.. హంద్రీనీవాను పక్కన పడేసింది: ఆనం


2లో

# కూలిన ప్రాజెక్టుకు..

## నిలబడిన ప్రాజెక్టుకు తేడా ఉంది: సీఎం రేవంత్‌రెడ్డి




పెద్దపల్లి: గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రాణవాయువు లాంటిదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు.

మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ సూచనల ప్రకారం వెళ్తాం.

# రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు



- రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని నిర్ణయించారు.
- ఈ కార్డులో ప్రభుత్వ పథకాలతో పాటు ఇతర వివరాలను పొందుపరచాలి.
- కుటుంబ అవసరాల గురించి క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించాలి.
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు తక్షణమే అందేలా ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

పథకాల కోసం కుటుంబాలు విడిపోకుండా, అందరికీ ప్రయోజనం చేకూరేలా పథకాలను 'రీడిజైన్' చేయాలని పరిశీలించారు.

అమరావతి: ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సమీక్షలో నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు.

"కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలి"అని సీఎం చంద్రబాబు అన్నారు.

## వరదల్లో చనిపోయిన వారి

### కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- వరదల్లో మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.
- మృతుల కుటుంబాలకు రూ. 50 లక్షల పరిహారం, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్.

2లో..

## వర్షం పూర్తిగా ఆగే వరకు సహాయక చర్యలు కొనసాగించాలి: మంత్రి సీతక్క

- వరద ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే పర్యటించి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులకు ఆదేశం.

2లో..

## గత ప్రభుత్వం రూ.400 కోట్లు ఖర్చు చేయలేక.. హంద్రీనీవాను పక్కన పడేసింది: ఆనం

మొదటిపేజీ తరువాయి

నెల్లూరు: గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానంపై సీఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని ఏపీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. రూ.84వేల కోట్లతో ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. నదుల అనుసంధానానికి పొరుగు రాష్ట్రాల సమ్మతి అవసరమని.. చంద్రబాబు ఆ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సముద్రంలోకి వృథాగా పోయే జలాలపైనా రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం రూ.400 కోట్లు ఖర్చు చేయలేక హంద్రీనీవా ప్రాజెక్టును పక్కన పడేసిందని.. కూటమి ప్రభుత్వం దాన్ని పూర్తి చేసిందని చెప్పారు. నెల్లూరులో మీడియాతో ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడారు.

“కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పనులు పూర్తవుతున్నాయి. సోమశిలకి 18,750 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రస్తుతం సోమశిల, కండలేరులో 150 టీఎంసీల నీటిని నిల్వ చేస్తాం. గత ప్రభుత్వం సోమశిల నుంచి కండలేరు ఫ్లడ్ ఛానల్ సామర్థ్యం 12 వేల క్యూసెక్కుల నుంచి 24 వేలకి పెంచుతామంది. మాజీ సీఎం జగన్, మాజీ మంత్రి ఆలోచన లేకుండా కమీషన్ల కోసం టెండర్లు పిలిచారు. పనులు మధ్యలోనే ఆపేశారు. సోమశిల హైలెవల్ కెనాల్ కోసం అవసరమైన భూసేకరణకు సీఎం చంద్రబాబు నిధులిచ్చారు. జిల్లాలో 40 పంచాయతీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.12.8కోట్ల నిధులు ఇచ్చారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి రూ.50కోట్లు కేటాయించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి జిల్లా ప్రజల తరుపున కృతజ్ఞతలు” అని ఆనం అన్నారు.

# ఏపీలో వర్షాలు..

## అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి:

మొదటిపేజీ తరువాయి

కృష్ణా పరివాహకంతో పాటు లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. ప్రమాదకర హోర్డింగులు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలన్నారు.

విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: మంత్రి గొట్టిపాటి

మరోవైపు విద్యుత్ అధికారులతో ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ (%+శీఱజూఫ్ఱ ౹ుజఱ ఖబఝుతీ%) టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలతో విద్యుత్ సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తాయని ఆయన ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఒకట్రెండు చోట్ల మినహా పెద్ద ఇబ్బందులు తలెత్తలేదని అధికారులు ఆయనకు తెలిపారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా ప్రజల్ని అప్రమత్తం చేయాలని అధికారులకు గొట్టిపాటి సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలోనూ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్



తిరుమల : తిరుమల శ్రీవారిని మహారాష్ట్ర గవర్నర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ దర్శించుకున్నారు. శ్రీవారి నైవేద్య విరామ సమయంలో ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆయనను స్వామి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట మంత్రి నారాయణ, తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి తదితరులు ఉన్నారు.

## ఏపీ వ్యాప్తంగా విలేజ్ క్లినిక్‌ల ఏర్పాటు.. ప్రభుత్వ నిర్ణయం

అమరావతి: ఏపీ వ్యాప్తంగా 4,472 గ్రామాల్లో విలేజ్ క్లినిక్ లు ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రూ.1,129 కోట్లతో సొంత భవనాలను నిర్మించ తలపెట్టింది. ఏడాది వ్యవధిలో నిర్మాణ పనులు పూర్తి చేయాలని మంత్రి సత్యకుమార్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులకు అవసరమయ్యే మొత్తం ఖర్చులో 80శాతం కేంద్రమే భరిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మరో 1,379 నూతన భవనాలను రూ.753 కోట్లతో నిర్మించాల్సి ఉందన్నారు. వీటిని 16వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి చెప్పారు.

## ‘ఆడుదాం ఆంధ్రా’ పేరుతో రూ.125 కోట్లు దోచేశారు: శాప్ ఛైర్మన్ రవినాయుడు



అమరావతి: గత ఐదేళ్లు వైకాపా హయాంలో క్రీడలను విస్మరించారని, ఆడుదాం ఆంధ్రా.. పేరుతో రూ.125 కోట్లు దోచేశారని శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆరోపించారు. ఆ నిధులు ఒక జిల్లాకు ఇస్తే చక్కటి మౌలిక సదుపాయాలు వచ్చేవన్నారు. విశాఖలో వీఎంఆర్డీఏతో కలిసి క్రీడా సౌకర్యాలు కల్పిస్తున్నట్టు చెప్పారు.

కరణం మల్లీశ్వరి సహకారంతో విశాఖలో వెయిట్ లిఫ్టింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్టు తెలిపారు. 2029 నేషనల్ గేమ్స్‌కు మన రాష్ట్రం ఆతిథ్యం ఇచ్చేలా బిడ్ వేస్తున్నామని, 2027లో పారా అథ్లెట్ పోటీలకు విశాఖ ఆతిథ్యమిచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. క్రీడలకు 3 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రో కబడ్డీని ప్రోత్సహిస్తున్నామన్నారు.

## మామ, అల్లుడు ఎన్ని కుట్రలు చేసినా పాపాలు పోవు

**శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని పేర్కొన్నారు. మామ, అల్లుడు ఎన్ని కుట్రలు చేసినా పాపాలు పోవని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.**




కామారెడ్డి, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ(గురువారం) ఏరియల్ సర్వే నిర్వహించారు.

సీఎం బృందం బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరి పెద్దపల్లి జిల్లాకు చేరుకున్నారు. ఏరియల్ వ్యూ ద్వారా గోదావరి, ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ను పరిశీలించారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ సీఎస్, డీజీపీ జితేంద్ర, తదితరులు ఉన్నారు.

ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చ పెడతాం..

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని పేర్కొన్నారు. మామ, అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో నీళ్లు నింపితే గ్రామాలే కొట్టుకుపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



మొదటిపేజీ తరువాయి

మెదక్: వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్ చేశారు.మెదక్‌లోని జీకేఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో వరద బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

“పోచారంలో నిన్న ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. వారిలో ఒకరి మృతదేహం లభ్యమైంది.. మరొకరి కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు గాలిస్తున్నాయి. మెదక్‌జిల్లాలో పునరుద్ధరణ పనుల కోసం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వివేక్ రూ. కోటి వరద సాయం ప్రకటించారు. మెదక్ పట్టణంలోని పిల్లికొట్టాల సబ్‌స్టేషన్ పూర్తిగా నీట మునిగింది. ఆ ఒక్క సబ్ స్టేషన్ పునరుద్ధరించాలంటేనే రూ.3 కోట్లు ఖర్చవుతాయి. రహదారులు కొట్టుకుపోయాయి, అనేక మంది ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులయ్యారు. లోతట్టు ప్రాంతాలన్నీ ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి. విపత్తు సాయం పెంచాలని, మృతుల కుటుంబాలకు రూ.50లక్షల చొప్పున పరిహారం, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం హెలికాప్టర్ పంపడంలో ఆలస్యం కావడం వల్లే ఆ ఇద్దరు చనిపోయారని గ్రామస్థులు బాధపడుతున్నారు. రామాయంపేట– సిద్దిపేట మధ్య జాతీయ రహదారిలో నందిగామ వద్ద పాత బ్రిడ్జినే జాతీయ రహదారికి అనుసంధానించడం వల్ల అది దెబ్బతిని రాకపోకలకు ఆటంకమేర్పడింది. పాత బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మించాలి” అని రఘునందన్‌రావు డిమాండ్ చేశారు.

## వర్షం పూర్తిగా ఆగే వరకు సహాయక చర్యలు కొనసాగించాలి: మంత్రి సీతక్క



మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు పర్యటించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితిపై ఆమె అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. లోతట్టు ప్రాంతాల ఇళ్లను పరిశీలించి, ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. ముంపులో ఉన్న ఇళ్ల నుంచి నీరు బయటికి పంపే చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్, వ్యవసాయ, తాగునీటి సరఫరా, పంచాయతీరాజ్ శాఖలు తక్షణం నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు మనోధైర్యం కల్పించాలని సూచించారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేసి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. వాగులు, చెరువుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు జారీ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని.. ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. త్వరలోనే జిల్లాలో పర్యటించి పరిస్థితులను సమీక్షిస్తానని సీతక్క తెలిపారు.

అధికారులు జిల్లాలోని వర్షాల తీవ్రత, వరద ఉధృతి, నష్ట పరిస్థితులపై మంత్రికి వివరాలు అందించారు. వర్షం తగ్గుముఖం పట్టినప్పటికీ, అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. వర్షం పూర్తిగా ఆగే వరకు సహాయక చర్యలు నిరంతరం కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, కలెక్టర్, ఎస్పీ, అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


## తెలంగాణలో వరదలు..

### సహాయం కోసం డయల్ 100కు కాల్ చేయండి: డీజీపీ జితేందర్



హైదరాబాద్: ఉత్తర తెలంగాణను భారీ వర్షాలు ముంచెత్తాయి. భారీ వర్షాల వల్ల 10 మంది వరకు చనిపోయి ఉండొచ్చని అనుకుంటున్నామని, మరణాలపై ఇంకా స్పష్టత రాలేదని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు.

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు వరదల్లో చిక్కుకున్న దాదాపు 2వేల మందిని రక్షించినట్టు చెప్పారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్, ఆర్మీ సాయంతో రెండు హెలికాప్టర్ల ద్వారా బాధితులను రక్షించినట్టు డీజీపీ వివరించారు. సహాయక చర్యల కోసం డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. రెండు వేల మంది సిబ్బందితో ఎస్డీఆర్ఎఫ్ ఏర్పాటు చేసి రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వరద ప్రభావిత ప్రాంతాల్లో కలిసి పనిచేస్తున్నాయన్నారు. ఒకవైపు గణేష్ ఉత్సవాలు ఉన్నప్పటికీ.. వరదలపై పోలీసు శాఖ పోరాటం చేస్తోందని తెలిపారు. వరద ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం తరలించేందుకు డీజీపీ కార్యాలయంలో కూడా అత్యవసర బృందాలను సిద్ధంగా ఉంచామని డీజీపీ తెలిపారు.




## మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలి: మాజీ మంత్రి కేటీఆర్

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వరద ప్రాంతాల్లో పర్యటించిన మాజీ మంత్రి

హైదరాబాద్: రాష్ట్ర రాజకీయాల్లో ఉప్పు నిప్పులా ఉంటే కేంద్ర మంత్రి బండి సంజయ్, మాజీ మంత్రి కేటీఆర్ ను వరద కలిపింది. వీళ్లి ద్దరూ అనూహ్యంగా వరద ప్రాంతాల పర్యటన లో కలుసుకున్నారు. గురువారం (ఆగస్టు 28) వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న సందర్భంగా కలవడంతో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. సిరిసిల్లలో వరద బాధిత ప్రాంతాలలో బండి సంజయ్ పర్యటించి వెలు తున్నారు. అదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా అక్కడికి చేరుకున్నా రు. యాదృచ్ఛికంగా ఎదురెదురు పడటంతో మర్యాద పూర్వకంగా కలుసుకుని పరస్పరం అభివాదం కరచాలనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారిద్దరు ఏం మాట్లాడుకున్నారన్నదానిపై స్పష్టత లేదు. ఈ క్రమంలో రెండు పార్టీల నాయకులు ఈ ఆకస్మిక పరిణామాన్ని ఆస్వాదిస్తూ కేరింతలు కొడుతూ బండి, కేటీఆర్ ల నాయకత్వం వర్ధిల్లాలంటూ పోటాపోటీగా నినాదాలు చేశారు.

# జనం కోసం నాడైన, నేడైన, రేపైన

- ఆలోచించేది వాళ్ల కష్టాల్లో తోడుండేది మీ బిడ్డ బాలన్ననే

జనసముద్రం న్యూస్ ఆగస్టు 28 నల్గొండ జిల్లా.కొండ మల్లేపల్లి

జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా నేడు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకులు.ఏం డి.ఖదీర్ కి ప్రభుత్వం నుంచి మంజూరు అయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గత పదేళ్ల కాలంలో ఇందిరమ్మ ఇంటి కోసం రేషన్ కార్డు కోసం ఎన్నో పర్యాయాలు అధికారుల చుట్టూ



తిరిగిన రాజకీయ నాయకుల చుట్టూ తిరిగిన, ఎలాంటి లాభం లేకుండా పోయిందని తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నమని మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. నేడు ఇందిరమ్మ రాజ్యంలో మా సొంత ఇంటి కల నెరవేరిందని, రేషన్ కార్డులు అందాయని, సన్న బియ్యం ఇంటింటికి వస్తున్నాయని, మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.మార్నింగ్ వాక్ లో గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే కి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.అనంతరం కొండమల్లేపల్లి మండల పరిధిలోని. బి సి.రెసిడెన్షియల్ స్కూల్ లో ఆకస్మికంగా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి తనిఖీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి సందర్భంగా జక్కుల కిరణ్ ముదిరాజ్ సేవాభావం

- వినాయక నగర్‌లో వెయ్యి మందికి ఉచిత వినాయక విగ్రహాల పంపిణీ

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 28





మల్కాజిగిరి:–వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సామాజిక కార్యకర్త, బీజేవైఎం మేడ్చల్ జిల్లా కార్యనిర్వాహక సభ్యులు కిరణ్ ముదిరాజ్ మల్కాజిగిరి నియోజకవర్గంలోని వినాయక నగర్ డివిజన్‌లో గల సంతోషిమాత దేవాలయం, వినాయక్ నగర్ చౌరస్తా, నేరేడ్మెట్ ఓల్డ్ పి ఎస్ వద్ద వెయ్యి మంది ప్రజలకు ఉచితంగా వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. వ్యాపారులు విగ్రహాల ధరలను విపరీతంగా పెంచి విక్రయిస్తున్న నేపథ్యంలో, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా తానే సొంత ఖర్చుతో వెయ్యి విగ్రహాలను కొనుగోలు చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కిరణ్ ముదిరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నదే నా ఆకాంక్ష. ధరల పెరుగుదల వల్ల పేద ప్రజలు విగ్రహాలు కొనలేని పరిస్థితిని గమనించి, ఈ చిన్న ప్రయత్నం చేశాము," అని పేర్కొన్నారు. కిరణ్ ముదిరాజ్ ఈ సేవా కార్యక్రమం ద్వారా స్థానికుల మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొని కిరణ్‌ను అభినందించారు.

# అరుంధతినియూత్ వినాయకు నీ పూజా లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంత రావు

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

వినాయకచవితి పండుగను పురస్కరించుకుని ఇందిరానగర్ అరుంధతినియూత్ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంత రావు అరుంధతి యూత్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం గణపతి హోమం జరిపించి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మట్టి వినాయకుడిని ప్రతిష్టించి సాక్షాత్తు అరుణాచల శివుడే



ప్రత్యక్షమయ్యేలా చేశారని యూత్ సభ్యులను అభినందించడం జరిగింది. అలాగే ఒరిస్సా, పూరి జగన్నాథ్ నుండి వికాస్ బృందం వచ్చి ప్రత్యేకంగా గణేషుడిని తయారు చేయడం గొప్ప విషయమని నవరాత్రులు భక్తి శ్రద్ధలతో పూజలు జరిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ , యూత్ అధ్యక్షులు జాలిగం విఘ్నేష్ , మాజీ కౌన్సిలరు పడిగల ప్రదీప్ , సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు , పెరుమాండ్ల ధరణి కుమార్, బండారు రవివర్ధన్, కరకాల సుదర్శన్, బట్టె సుదర్శన్, సిలివేరు రమేష్, చిలుకమారి గణేష్, బుషపాక ఈశ్వర్ బాబు, బర్రె నరేందర్, ఎడ్ల భరత్ , ఐలాపురం బాబు, దర్గాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30వ తారీఖున బోనకల్లు మండల కేంద్రంగా జరగబోయే చేయూత పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయండి.

జనసముద్రం న్యూస్ మధిర:



మేకల రాజా,ఎంఆర్పిఎస్ మధిర మండల అధ్యక్షులు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ భాగంగా వికలాంగులు,వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేయూత పెన్షన్ దారులకు, 2000 పెన్షన్ 4000 కు పెంచాలని , 4000 పెన్షన్ 6000 కు పెంచాలని, బోనకల్ లో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాము.

# ఖమ్మం జిల్లాలోని ప్రజలకు మల్లు నందిని విక్రమార్క విజ్ఞప్తి



జన సముద్రంన్యూస్ మధిర:

చింతకాని, మధిర, వైరా మండలాలకు రెడ్ అలెర్ట్ అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం. చెరువులు, కుంటలు దగ్గర ఎవరు ఉండకూడదు అని అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరు బయటకు రావద్దని అప్రమత్తంగా ఉండాలని మల్లు నందిని విక్రమార్క గారు విజ్ఞప్తి చేస్తున్నారు

# ప్రయాణికుల ప్రాణాలు పోతున్న పాలకులకు పట్టదా..?

- ఇంకా ఎందరి ప్రాణాలు పోతే స్పందిస్తారు...?
- నీళ్లు పోవడానికి తక్షణం నాగిరెడ్డిపల్లి నందనం మధ్యన ఉన్న జాతీయ రహదారిపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.28) జనసముద్రం న్యూస్ భువనగిరి:–





చిట్యాల నుండి భువనగిరి మీదుగా జగదేవపూర్ వరకు ప్రయాణికులు,మీద వెహికల్స్ వెల్లె ప్రధాన జాతీయ రహదారి భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి,నందనం గ్రామాల మధ్యన ఉన్న బ్రిడ్జిని వెడల్పు,ఎత్తు లేకపోవడంతో వచ్చిన వరదతో ప్రయాణికుల ప్రాణాలు పోగొట్టుకుంటున్న పాలకులకు పట్టదా..? ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే పాలకులు స్పందిస్తారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి.జహంగీర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇప్పటికైనా నాగిరెడ్డిపల్లి నందనం గ్రామాల మధ్యన జాతీయ రహదారి పైన నీళ్లు పోవడానికి తక్షణం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని సూచించారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నందనం నాగిరెడ్డిపల్లి మధ్యన రోడ్డుపై నుంచి నీళ్లు పోతున్న ప్రాంతాన్ని సందర్శించిన అనంతరం "నిరసన " కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ గత 10 నుంచి 12 సంవత్సరాలుగా నాగిరెడ్డిపల్లి నందనం మధ్యన రోడ్డ నుండి నీళ్లు పోవడానికి ఉన్న బ్రిడ్జి సరిపోకపోవడంతో అనేకసార్లు చిన్న వర్షానికి కూడా వాహనాలు ప్రయాణికులు రోడ్డు దాటడంలో ఇబ్బందులు పడుతున్నారని,ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. భువనగిరి పట్టణం మొదలుకొని మండల పరిధిలోని 10 గ్రామాలకు పైగా చెరువులు నుండి అలుగులు పోయడంతో,ఆ నీళ్లు మొత్తం కూడా ఈ జాతీయ రహదారి పైన చిన్న బ్రిడ్జి నుండి నీళ్లు అవతలి భాగం పోవడానికి లోతు వెడల్పు సరిపోక రోడ్డు పైనుండి నీళ్లు వెళు_న్నాయని,నీళ్ల లోతు ప్రయాణికులకు సరైన అవగాహన లేక నీళ్లు దాడుతూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. పాలకులు వర్షాలకు నీళ్లు వచ్చినప్పుడు ప్రజలు, రాజకీయ పార్టీలు ఆందోళన చేసినప్పుడు కంటి తడుపు చర్యలు తప్ప పరిష్కారం చూపడం లేదని విమర్శించారు.గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి పలుమార్లు సిపిఎం ఆధ్వర్యంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరిన పట్టించుకోవడంలేదని అన్నారు.వివిధ జిల్లాలను రాష్ట్రాలను కలుపుతూ కొనసాగుతున్న ఈ జాతీయ రహదారి చాలా కీలకమైనదని, వందలాది ట్రాన్స్పోర్ట్ వెహికల్స్,వేలాదిమంది ప్రయాణికులు ఈ రోడ్డు వెంబడి నిత్యము రాకపోకలు కొనసాగిస్తారని, ఇలాంటి రోడ్డు విషయంలో పాలకులు నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు.గత రెండు రోజులుగా ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు.ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులతో పాటు జిల్లా కలెక్టర్,జిల్లా యంత్రాంగం స్పందించి హై లెవెల్ బ్రిడ్జిని తక్షణం నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని జహంగీర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,భువనగిరి మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, మండల నాయకులు వడ్డబోయిన వెంకటేష్, గునుగుంట్ల శ్రీనివాస్, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండపురం యాదగిరి, జిట్టా అంజిరెడ్డి,ఎదునూరి వెంకటేష్, సురుపంగా ప్రకాష్, ఆయా గ్రామాలకు సంబంధించిన సిపిఎం సభ్యులు కదారి కృష్ణ, ఎండి. జహంగీర్, కొల్లూరి సిద్దిరాజు, మొగిలిపాక సుధాకర్, గంగదారి గణేష్, బీస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల గణేష్ యూత్ అసోసియేష గణపతి విగ్రహ ప్రతిష్టాపన....

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



భువనగిరి పట్టణంలో భువనగిరి పట్టణ 27 వార్డులో అశోక్ నగర్ బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణపతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో హిరె కార్ శ్రీనివాస్ , గణేష్ నాగరాజ్ సాయి కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది

# ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి క్యాంప్ లోఅధికారుల సమీక్ష సమావేశం...

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



భువనగిరి పట్టణంలో భువనగిరి శాసనసభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గంలోని వినాయక నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయితీరాజ్, పోలీస్, ఆర్ అండ్ బీ, ఎలక్ట్రిసిటి అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వీరా రెడ్డి లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు ఆర్డీవో కృష్ణా రెడ్డి పాల్గొని ఈ సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వినాయక నిమజ్జనాల ఏర్పాట్లపై ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా చూడాలని, ఎలాంటి సమస్యలున్న వెంటనే పరిశ్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం భువనగిరి పెద్ద చెరువును అధికారులతో, ఉత్సవ సమితి సభ్యులతో పరిశీలించారు. యువత నిమార్జనాలలో జాగ్రత్త వహించాలని తెలిపారు..

# కృష్ణయ్య దశదినకర్మలో పాల్గొన్న:- మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

జనసముద్రం న్యూస్ ఆగస్టు 28: డిండి :–

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం దాసరి నెమిలిపూర్ బిఆర్ఎస్ గ్రామశాఖ నాయకులు శిరసనగండ్ల కృష్ణయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు.గురువారం దాసరి నెమిలిపూర్ గ్రామంలో కృష్ణయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని కృష్ణయ్య చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ కృష్ణయ్య మృతి పార్టీకి



తీరనిలోటు అని అన్నారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి, కృష్ణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు,డిండి పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు,మర్రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,ఉప్పుగంటి ప్రశాంత్ రావు,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ జహంగీర్,జీ.మాధవరెడ్డి కామోజు నరేష్, జూలూరి రమేష్ గౌడ్,రమావత్ తులిసీరం, వద్యా బాలు,ఎస్కె బషీర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల నిరీక్షణ

కల్వకుర్తి
జనసముద్రం న్యూస్
ఆగస్టు 28




పంటలకు అత్యవసరమైన యూరియా కోసం రైతులు గురువారం ఉదయం నుంచి వ్యవసాయ కేంద్రం ఎదుట క్యూలు కట్టారు. వందలాది మంది రైతులు ఎదురుచూసినా, కేంద్రానికి వచ్చినది కేవలం 450 బస్తాల యూరియా మాత్రమే. గంటల తరబడి ఎండలో నిలబడి, ఒక్క బస్తా ఎరువు కోసం పోటీ పడిన రైతులు చివరకు నిరాశతో వెనుదిరిగారు. "పంట నిలబెట్టుకోవడానికి యూరియా తప్పనిసరి. సరఫరా తగ్గితే కష్టపడి వేసిన పంట వృథా అవుతుంది" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా సరఫరా తక్కువగా రావడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. పంటలు ఎండిపోకుండా చూడాలని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## భువనగిరి పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.

- **విగ్రహాలను పూర్తి గా నిమజ్జనం జరిగేటట్టుగా ఏర్పాట్ల చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు**

జన సముద్రం న్యూస్ యాదాద్రి

భువనగిరి జిల్లా:
భువనగిరి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీ కుంభ అనిల్ కుమార్ రెడ్డి అధికారులను పిలిచి గణేష్ నవరాత్రుల సంబంధించి భువనగిరి పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం మాట్లాడుతూ వర్షాకాలం వర్షాలు విపరీతంగా కురుస్తున్న సందర్భంగా భువనగిరి పెద్ద చెరువు వద్ద పెద్ద ఎత్తున నీళ్లు రావడం జరిగింది కాబట్టి అధికారులను పిలిపించి



బోనగిరిలో సుమారు 300 విగ్రహాల ఏర్పాటు చేయడం జరిగింది కావున అన్ని విగ్రహాలను పూర్తి నిమజ్జనం జరిగేటట్టుగా ఏర్పాట్లను నిర్వహించాలని ప్రత్యేకంగా ఎమ్మెల్యే కుంభం అధికారులకు తెలియజేయడం జరిగింది ప్రత్యేకంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి స్పందించి అధికారులతో మాట్లాడినా సందర్భంగా అధికారులు స్పందించి అవసరమనుకుంటే పెద్ద చెరువు వద్ద వెహికల్ దిగబడకుండా వన్ ఫీట్ తో సిసి రోడ్డు కూడా అవసరం అనుకుంటే వేసి భువనగిరి గణేష్ ఘాట్క ఉండేలా ఏర్పాటును నిర్వహించాలని ఆదేశించినందుకు ప్రత్యేకంగా ఎమ్మెల్యే గారికి బోనగిరి గణేష్ ఉత్సవ సమితి నుండి ధన్యవాదాలు తెలియజేసుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొత్నాక్ ప్రమోద్ కుమార్ గ్రంథాలయ చైర్మన్ ఆవేజ్ చిస్తి,బర్రె జాంగిర్ , పొత్తంశెట్టి వెంకట్, కూర వెంకటేష్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి సామల రవీందర్, సల్లావుద్దీన్ తాడూరి నరసింహ లై కే అత్తర్, జంగయ్య, పెంట ప్రవీణ్, పచ్చళ్ళ జగన్ ముత్తు, మరియు గణేష్ ఉత్సవ సమితి గౌరవ సలహాదారులు సురవి శ్రీనివాస్ గౌడ్ దేవరకొండ నరసింహ చారి ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ చందు ,రాల బండి కృష్ణ చారి ఉపాధ్యక్షులు నామోజు రాజు, తాడూరి రాజ్ కుమార్ ట్రెజరర్ ఒకల రవీందర్ కానుగంటి ప్రేమ్ కుమార్ గాయబాక పృథ్వి ఎర్రబెల్లి నాగరాజు కనుకుంట్ల రమేష్ గిసా కొండల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.28)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-



యువజన కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి - రమ్య దంపతుల కుమార్తె బారసాల మహోత్సవమునకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి. ఈ వేడుకలో బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గూడూరు నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబాగుడి రోడ్డులో వినాయకుడినీ మేళ తాళాలతో ఊరేగింపు

జన సముద్రం న్యూస్ ఆగస్టు 29



సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవి పట్టణంలో సాయిబాబా నగర్ నుండి ఆంజనేయ స్వామి గుడి బిఎస్ఎన్ఎల్ టవర్ వద్దకు ఊరేగింపుగా మేల తాళాలతో ఘనంగా వినాయకుని ఊరేగింపుగా బయలుదేరినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కొత్త బిక్షపతి రేఖ వెంకటేశ్వర్లు సైదులు ఎల్లావుల హనీ చెక్కుల పందు ఎల్లావుల భాగ్యలక్ష్మి గౌతమ్ గొల్ల గోపి జానకి సైదమ్మ తదితరులు పాల్గొన్నారు

## పాపమ్మ బస్తీలో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 29
124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పాపమ్మ కాలనీ లో డ్రైనేజీ నీరు రోడ్లపై పొంగి సమస్యగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ పాపమ్మ బస్తీలో పర్యటించి సమస్యను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ క్లియర్ గా ఉండి కూడా నీరు రోడ్డు పైకి పొంగి ప్రవహిస్తోందని, ఎక్కడైతే పొంగుతుందో ఆ మ్యాన్ హోల్ నుండి ముందు మ్యాన్ హోల్ మధ్యలో పైప్ లైన్ డ్యామేజ్ అయ్యి ఉండవచ్చు కాబట్టి వెంటనే మరమ్మతు పనులు మొదలుపెట్టి



సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తునందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. భారీ వర్షాలతో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిహెచ్ఎంసి అధికారులు మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, పాపమ్మ, రాంచందర్, వేలు, రాము, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## లోయర్ మానేరు ప్రకటన

- **డ్యామ్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసే అవకాశం**

కరీంనగర్ జనసముద్రం న్యూస్ ఆగస్టు28



లోయర్ మానేరు డ్యామ్ ఎగువ ప్రాంతాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, అలాగే మిడ్ మానేరు రిజర్వాయర్ నుండి వస్తున్న వరదల కారణంగా ప్రాజెక్టులో నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. దీని కారణంగా రేపు శుక్రవారం ఉదయం 9 నుంచి 10 గంటల మధ్యలో స్పిల్వే గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు దిగువన మానేరు నది పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు మరియు సామాన్యులు నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని డ్యామ్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## గంగిడి వెంకట్ రెడ్డి మృతి బాధాకరం:-మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

జనసముద్రం న్యూస్ ఆగస్టు 28: డిండి :-
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం దాసరినెమిలిపూర్ గ్రామ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త డాక్టర్ గంగిడి వెంకట్ రెడ్డి మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. గురువారం వెంకట్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ



సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ వెంకట్ రెడ్డి మృతి గ్రామ ప్రజలకు తీరని లోటు అని ఆయన అన్నారు. వెంకట్ రెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజనేని వెంకటేశ్వరరావు,ఉప్పుగంటి ప్రశాంత్ రావు,మాజీ మండల కో- ఆప్షన్ సభ్యులు ఎండి. జాంగిర్,మల్రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ప్రవీణ్ రావు,పసునూరి వెంకటయ్య, పసునూరు హనుమంతు, షేక్ బషీర్, పసునూరి తిరుపతయ్య, బొడ్డుపల్లి హనుమంతు,పసునూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు తగ్గి వరద కష్టాలు తొలగించాలని వరసిద్ధి వినాయకునికి ప్రత్యేక పూజలు జరిపిన గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం.

జన సముద్రం న్యూస్ ఆగస్టు 28 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.
గత నాలుగు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో భారీగా కురుస్తున్న వర్షాల వల్ల, నదులు, వాగులు, చెరువులు పొంగి పొర్లు తున్న సందర్భంగా వచ్చిన వినాయక చవితి పండుగనుభారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ వర సిద్ధి వినాయక ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆచరిస్తున్నారు. దివ్య క్షేత్రం భద్రాద్రిలో కూడా అనేక ప్రాంతాలలో గణపతి నవరాత్రులు నిర్వహిస్తున్నారు. భద్రాచలం రంగనాయకుల గుట్టపై జరుగుతున్న గణేశు ని పూజలో గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ పాల్గొని ప్రత్యేక పూజలుజరిపారు. పంచమి గురువారం జరిగిన విశేష పూజ లో భారీ వర్షాలు, వరదలు తగ్గి సుఖశాంతులతో ప్రజలు జీవించాలని వరసిద్ధి వినాయకుని ప్రార్థించారు, వర్ష మరియు వరద బాధితులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.



## రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్లను విడుదల చేయాలని వినాయకునికి వినతిపత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు.

జన సముద్రం న్యూస్ : ఆగస్టు 28 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ మరియు స్కాలర్షిప్లను విడుదల చేయాలని "వినాయకుని"కి వినతి పత్రం అందజేశారు., ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అజ్ఞానం తొలగించి,తగిన బుద్ధి చెప్పి విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ మరియు స్కాలషిప్లను విడుదల చేసేలాగా దీవించాలని వినాయకుడిని వేడుకోవడం జరిగింది అని అన్నారు. ప్రభుత్వాలు మారిన విద్యార్థుల గోసలు మారడం లేదని, ఆరు పథకాల పేరిట రాష్ట్రాన్ని ఆగం చేసిండు ఈ ముఖ్యమంత్రి అని మండిపడ్డారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్స్ మరియు స్కాలర్షిప్లను విడుదల చేయకుండా కాలక్షేపం గడుపుతున్నాడు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని విద్యార్థులకు రావలసిన ఫీజులను 8300 కోట్లను పెండింగ్ లో పెట్టింది. తద్వారా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విదార్థుల దగ్గరి నుండి వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. హాస్టల్లో కనీసం మౌళిక వసతులు లేకుండా విద్యార్థులు అనారోగ్యానికి గురై చనిపోతున్న ఈ ముఖ్యమంత్రి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చాలా బాధాకరమని అన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్ లో వసతులు సరిగా లేని కారణంగా అద్దె భవనంలో విద్యార్థులు ఇరుకిరుకు గదుల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు మెస్,కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని తద్వారా నాణ్యమైన భోజనం



అందడం లేదని దీనికి ప్రభుత్వ వైఫల్యం మే కారణమని ఆరోపించారు. తదితర పరిసరాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటీ గురుకులాల్లో టీచింగ్-నాన్ టీచింగ్ సిబ్బంది లేని కారణంగా విద్యార్థులే చదువుకోవాల్సిన దౌర్భాగ్యమైన స్థితికి దిగజార్చింది దీనితోపాటు గురుకుల లో నిత్య కృత్యంగా మారిన ఫుడ్ పాయిజన్ లను అరికట్టలేక పోయింది. అధికారులు మంత్రులు పేపర్ల ప్రకటనలకే తప్ప సమస్య పరిష్కారం జరిగిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. మత్తుమాదకద్రోగాలు గంజాయి విచ్చలవిడిగా పాఠశాలలో కళాశాలల కేంద్రంగా పెరిగిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, విద్యార్థులను పట్టించుకునే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. అదేవిధంగా సకాలంలో ఫీజులు అందని కారణంగా కొన్ని ప్రైవేటు కళాశాలలో డిగ్రీ కళాశాలలో మూసివేసిన వైనం చోద్యం చూస్తుంది ఈ ప్రభుత్వం. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వెంటనే మొండి బకాయలను విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు విద్యను పూర్తిగా వ్యాపారంగా మారుస్తున్న యాజమాన్యాలపై చట్టరిత్య చర్యలు తీసుకొని గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రులు ఎమ్మెల్యేలు రాష్ట్ర ముఖ్యమంత్రి విషయాలన్నిటిపై చర్చించి నిర్ణయాలు తీసుకుని విద్యా సంస్థలను విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని పెద్దపల్లిలో కొలువుదీరిన గణనాథునికి విన్నపించుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అజయ్ నాయకులు అరవింద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులుగా ముత్తె సత్తయ్య ఎన్నిక

జనసముద్రంన్యూస్:
లక్షెట్టిపేట:ఆగష్టు 28:



మంచిర్యాల జిల్లా భారతీయ జనతా (బీజేపీ) పార్టీ ఉపాధ్యక్షులుగా మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ ముత్తె సత్తయ్య ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ప్రకటించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ గురువారం తెలిపారు. రాష్ట్రంలోని పలువురికి వివిధ హోదాల్లో బీజేపీ పదవులను ప్రకటించింది. దీనిలో భాగంగా ముఖ్యమైన పలువురు సీనియర్స్, రాజకీయ అనుభవం గల నాయకులను పదవులకు ఎంపిక చేశారు. పార్టీని బలోపేతం చేయడంలో కీలకంగా వ్యవహరించే నాయకులను ఎంపిక చేశారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్ష పదవిని కట్టబెట్టినందుకు మరింత బాధ్యతతో అందరినీ కలుపుకుని శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి పాటుపడుతానని ముత్తె సత్తయ్య వెల్లడించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీకే పట్టం కడతారన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రైవేట్ ఆస్పత్రుల్లో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన

- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.అన్నా ప్రసన్న**

**జనసముద్రం న్యూస్ : ఆగస్టు 28 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

పెద్దపల్లి, మంథని, ధర్మారం మరియు సుల్తానాబాద్ ఏరియాలో నిర్వహించుచున్న ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్స్, డెంటల్ క్లినిక్స్, ల్యాబ్ లు, డయాగ్నో స్టిక్, ఇమేజింగ్ సెంటర్ లకు బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన కార్యక్రమంను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము లోని సమావేశ మందిరం లో నిర్వహించామని జిల్లా వైద్య అండ్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి అన్నారు. ఆసుపత్రులలో బయో జీవ వ్యర్థాల నిర్వహణ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010 ప్రకారం బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ -2016 ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యందే పూర్తి భాధ్యత అని అన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి పొందిన వెంకట రమణ ఇన్సినిరేటర్ ఏజెన్సీ ద్వారా ఈ వ్యర్థాలను డిస్పోజ్ చేయాలి అని అన్నారు. ఇందుకు రెడ్, బ్లూ, ఎల్లో రంగుగల బిన్ లను వాడాలి, వీటితో పాటు పంక్చర్ ప్రూఫ్ కంటైనర్లను కూడా నిడిల్స్, పగిలిన ఇంజక్షన్ గాజు ముక్కలు వేయుటకు వాడాలి అని అన్నారు. ఏజెన్సీ ఆసుపత్రుల యజమాన్యంల ఫీడ్ బ్యాక్ తీసుకొని గ్యాప్ లను గుర్తించి ఏజెన్సికి యజమాన్యానికి సూచనలు చేశారు. ఏజెన్సీ తో టై అప్ రిజిస్ట్రేషన్ గడువు మూడు నెలల ముందే ఫీజు చెల్లించి రిన్యూవల్ చేసుకోవాలి అని అన్నారు. ఏయే రోజులలో ఈ వ్యర్థాలను ఏజెన్సీ వారు సేకరించే వివరాలు నమోదు చేయుటకు ఆసుపత్రి యాజమాన్యం లాగ్ బుక్ నిర్వ హించాలి అని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది మారినప్పుడు వారి వివరాలు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంనకు తెలియజేయాలి అని అన్నారు. కొత్తగా వచ్చిన సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి అని అన్నారు. ఏజెన్సి వాహానాలను ట్రాక్ చేయుటకు జి పి ఎస్ ట్రాకింగ్ వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి ఇవ్వాలని ఏజెన్సీ వారిని కోరారు. డాక్టర్లు వారి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి అని అన్నారు. ఆసుపత్రిలో ఎక్కడైతే బయో వ్యర్థం



ఉత్పత్తి అవుతుందో అక్కడనే సెగ్రిగేషన్ చేసి (వేరుపరచి) ఈ వ్యర్థాలను ఆయా కలర్ కోడెడ్ బిన్ లలో వేయాలి అని అన్నారు. ఈ బయో మెడికల్ వ్యర్థాలను మున్సిపల్ బిన్ లలో వేయకూడదు అని అన్నారు. అలా వేసినచో మున్సిపల్ సిబ్బందికి, ప్రజలకు ఇన్ఫెక్షన్ సోకే అవకాశాలు ఉంటాయి. ఇలా ఎవరైనా చేసిన యెడల వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. వెంకటరమణ ఇన్సినరేటర్స్ ఏజెన్సీ నుండి పాల్గొన్న సతీష్ మరియు సిబ్బంది బయో మెడికల్ వ్యర్థాలను ఎలా వేరు చేయాలో వారికి వివారించారు.

**బయో మెడికల్ వ్యర్థాలను వేరుపరుచుట:-**

బయోమెడికల్ వేస్ట్ ను తగ్గించు కొనుటకు చక్కగా నిర్వహించుటకు ముఖ్యంగా చేయవలసినది. వ్యర్థాలను గుర్తించడము, వేరుచేయుటము. బయోమెడికల్ వ్యర్థాలను గుర్తించబడిన రంగు సంచులలోనూ డబ్బాలలోనూ వేరువేరుగా విడదీయుట బయోమెడికల్ వ్యార్థాల నిర్వహణలో చాల ముఖ్యమైన భాగం. ఈ వ్యర్థాలను వేరుచేయుట మరియు వివిధ రంగులతో గుర్తించిన డబ్బాలలో వేయుటము కేంద్ర కాలుష్య నియంత్రణా మండలి నిబంధనలను అనుసరించి ఈ క్రింది తెలియచేసిన విధంగా వేరుచేసి నాశనం చేయాలి. పసుపు :- మానవ అవశేషాల వ్యర్థాలు:- (ఆపరేషన్ జరిగేటప్పుడు తీసేసిన భాగాలు, చీము, గడ్డలు, ప్లాసెంటా, నిర్మూలించబడిన పిండము మొదలైనవి), అంటురోగాలకు కారణమయ్యే వ్యర్థాలు:- (దూది, గాజుగుడ్డ, బ్యాండేజ్లు, అతికించే ప్లాస్టర్లు. రక్తం, చీము, మూత్రము మరియు ఇతర ద్రావకాలతో తడిసిన / తగిలినవి).

కాలం చెల్లిన మందులు, మిగిలిన మందులు, ఇతర రసాయన వ్యర్థాలు వేయాలి. బ్లడ్ బ్యాగులు, ల్యాబ్ కల్చర్, స్పెసిమన్స్ మొదలగునవి. ఎరుపు:- ఐ.వి. సెట్స్, ఐ.వి. బాటిల్స్, సిరంజిలు (సూదులు లేకుండా), ఫోలిస్ కాథటర్, నాసో - గాస్ట్రిక్ గొట్టము, ఆస్పిరేషన్ గొట్టము, చేతి తొడుగులు, అన్ని రకముల ప్లాస్టిక్, రబ్బర్ మొదలగునవి.నీలం : =డిన మెడిసిన్ వయల్స్ మరియు ఆంపుల్స్ మెటాలిక్ బాడీ ఇంప్లాంట్స్ మొదలగునవి. తెల్లని మరియు రంధ్రముపడని డబ్బా:- పదునైనవి ఆపరేషన్ చేసేటప్పుడు వాడి పారేసే సూదులు, బ్లేడ్లు, బటర్ సూదులు, లాన్సెట్స్ మొదలగునవి. సోడియం హైపోక్లోరైట్ ద్రావణం నిండి ఉంచాలి. బయోమెడికల్ వ్యర్థాల సేకరణ:- నర్సింగ్ సిబ్బంది వ్యర్థపదార్థాల కవరు 3/4 వంతు వరకు నిండి తర్వాత గట్టిగా కట్టెటట్లు చర్యతీసుకోవాలి. పదునైన వ్యర్థాలు వుంచే డబ్బాలను వ్యర్థాలు పారవేసిన తరువాత తిరిగి ఉపయోగించుకోవచ్చును. వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశాలలో ఎక్కువ వ్యర్థాలు నిల్వ కాకుండ చూసుకోవాలి. డబ్బాలలో వ్యర్థాలను పారవేసిన తర్వాత తిరిగి అదే రంగు గల కవరులను డబ్బాలలో అమర్చుకోవాలి. బయోమెడికల్ వేస్ట్ నిల్వచేయునప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు:- నిల్వ ఉంచే ప్రదేశం తప్పనిసరిగా చొరబడటానికి వీలులేని విధంగా, మురుగునీటిని బయటకు పంపేవ్యవస్థతో గట్టినేలను కలిగి ఉండి, సులువుగా శు భ్రపరుచుటకు మరియు అంటు రోగాలు వ్యాప్తిచెందకుండా ఉండాలి. ఈ ప్రదేశానికి సరైన నీటి వసతి కలిగి ఉండి శుభ్రము చేయుటకు అనుకూలంగా ఉండాలి. ఇతరులు, జంతువులు, కీటకాలు, పక్షులు రాకుండా ఈ గదిని తాళంవేసి ఉంచాలి. ఈ గది వ్యర్థాలు సేకరించే వాహనాలు రావడానికి అనుకూలంగా ఉండాలి. ఈ గదికి సూర్యకాంతి సోకకుండా ఉండాలి. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, మంథని, ధర్మారం , సుల్తానాబాద్ ఏరియాలోని ఆసుపత్రులు, క్లినిక్ లు, ల్యాబ్ లు, డెంటల్ క్లినిక్ లు స్కానింగ్ కేంద్రాల డాక్టర్స్, యాజమాన్యం, సిబ్బంది వెంకటరమణ ఇన్సినరేటర్స్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షానికి నేల కూలిన ఇల్లు పరిశీలించిన జన్నారం రెవెన్యూ ఆర్ ఐ

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి జన్నారం మండలం**



ఆగస్టు 28 గురువారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పత్తి రాజన్న రేకుల ఇల్లు గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి తడిచి రాత్రి వారి కుటుంబం నిద్రిస్తున్న సమయంలో అకస్మాత్తుగా కూలింది ఆ సమాచారం తెలుసుకున్న జన్నారం మండల రెవెన్యూ అధికారి ఆర్ఐ గంగరాజు హుటా హుటిన చింతగూడ గ్రామానికి చేరుకొని కూలిన ఇల్లును పరిశీలించి ఎలా జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు కూలిన ఇంట్లో కుటుంబం నిద్రిస్తుందని వారికి ఎలాంటి ప్రాణనాష్టం జరగలేదని నష్టపోయిన పత్తి రాజన్న కుటుంబానికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందే విధంగా పై అధికారులు దృష్టికి తీసుకెళ్తానని పంచనామ చేసుకొని వెళ్లారు ఈ యొక్క కార్యక్రమంలో చింత కూడా గ్రామపంచాయతీ సెక్రెటరీ కల్లం రాజన్న అశోక్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# 80 ఈయర్స్





ఈ ఫోటో చూసిన తర్వాత కొన్ని విషయాలను మిత్రులతో పంచుకోవాలనిపిస్తోంది. జీవితాన్ని కాచివడపోసిన సింపుల్ మనుషులు వీళ్లు. స్వరం తక్కువ..సిద్ధాంతంపై మక్కువ కీర్తికాంక్షలొద్దు..ప్రజాసేవే ముద్దు వ్యక్తిగత హుందా..పడనీయలేదు నింద చిక్కిన అవకాశాలు తక్కువ.. చెరగని ముద్రవేయాలన్న సంకల్పం ఎక్కువ సత్యధర్మ పరాక్రముడు..సద్గుణ సంపన్నుడు అప్పట్లో ఆ ఒక్కటే పెద్దదిక్కు.. పీపుల్స్ క్లినిక్..ప్రజావైద్యశాల రోజూ వచ్చిపోయే వందలాదిమంది రోగులకు చికిత్సనందిస్తూనే... ప్రజల్లోకి వెళ్లారాయన. నేనూ పచ్చజెండా చేతబట్టి ప్రచారంలో పాల్గొన్నందుకు ఇప్పటికీ గర్వంగా ఉంటుంది. అప్పట్లో అనిపించింది..ఇంతటి సౌమ్యంగా మనుషులు ఎలావుంటారా అని. ఎదుటివాళ్లు చెప్పేది పూర్తిగా వినేతత్వం..సమస్యనంతటినీ తెలుసుకొని స్పందించే వైఖరి..ఏస్థాయిలో సమావేశాలు జరుగుతున్నా..వైరిపక్షం నుంచి వచ్చే విమర్శలకు కూడా చాలా తక్కువ స్వరంతోనే ఫుల్ క్లారిటీతో ఆన్సర్ చేసేవారు. అప్పట్లో మళ్లీ అనిపించింది..ఎంత డాక్టర్ అయితే మాత్రం..మనిషికి ఆవేశకావేశాలు ఉండవా అని. పార్టీ సంక్షోభ సమయంలో..సార్ వైఖరి ఎలావుంటుందో..ఏవైనా శషభిషలుంటాయా..ముందూవెనకా చూసుకొని అడుగేస్తారా అనుకున్నా...ఏం లేదు, ఆయన నమ్మిన సిద్ధాంతానికి, ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా వెంటనే నిర్ణయం తీసుకున్నారు. అప్పుడనిపించింది..ఈయన అసాధ్యుడని. డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గారి పేరు తలచుకున్నా చాలు..ఇప్పటికీ నా మనసు కుదుటపడుతుంది. ప్రశాంతమవుతుంది. నిర్మలమవుతుంది.ఆలోచింపజేస్తుంది. రియల్లీ గ్రేట్. కుడోస్ టు డాక్టర్ గారు. ఇంతటి వ్యక్తితో దాదాపు 60ఏళ్ల సహజీవనం..అంటే, రియల్లీ, రియల్లీ గ్రేట్. ఒక అదృష్టం కూడా. నేననుకుంటాను..రామనాథం గారి వ్యక్తిత్వం ఆయన ఒక్కరిది కాదు...దంపతులిద్దరిది. ప్రతి మగాడి విజయం వెనుక ఓ స్త్రీ ఉంటుందంటారు. అడుగడుగునా వాళ్లందించే ప్రోత్సాహమే ఉన్నతస్థాయికి చేర్చుతుంటుంది. నిన్న గ్రూపులో రవీంద్ర మెసేజ్ పెట్టేవరకూ నాకు తెలియదు.. డాక్టర్ గారి భార్య పేరు. నాకు వాళ్లిద్దరూ దాదాపు 40ఏళ్లుగా తెలుసు. ఏ ఫంక్షన్లున్నా..ఎవరు పిలిచినా..తప్పకుండా హాజరవుతుంటారు. నేను...రత్నమాణిక్యం గారిని చూసినప్పుడల్లా..రామనాథం గారి భార్యవాళ్లు వచ్చారని ఇంటికెళ్లినప్పుడు మా అమ్మానాన్నకు చెబుతుండేవాడిని. ఇప్పటికీ మా అమ్మానాన్నలకు కూడా తెలియదనుకుంటా..రామనాథం గారి భార్యపేరు. మాకే కాదు..చాలామందికి తెలియదనుకుంటాను. పేరు కూడా పెద్దగా తెలియకుండా..గ్రేట్ 80ఈయర్స్ అందులోనూ దాదాపు 60ఏళ్ల సంసారజీవితం 80ఈయర్స్..నాట్ సమ్ థింగ్, ఇట్ ఈజ్ ఎవ్రీథింగ్ ఇష్టాయిష్టాలుంటాయి.. అభిప్రాయాలుంటాయి.. కష్టసుఖాలుంటాయి.. చిన్నపాటి కోరికలుంటాయి.. సమస్యలుంటాయి..అలుపుసొలుపులుంటాయి. పంచుకోవాల్సిన బరువూబాధ్యతలుంటాయి.. ఈ 25,30ఏళ్ల మన సంసార జీవితంలోనే ఎన్ని చూశాం. అలాంటిది మరి అంత పెద్ద వ్యక్తివెనక, అదీ రాజీలేని వ్యక్తి వెనక.. నిబ్బరంగా, గుంభనంగా ..గ్రేట్ అమ్మా రత్నమాణిక్యం గారు. ఇంతటి పేరు తెస్తారనే మీకు ఆ పేరు పెట్టారేమో..మీ తల్లిదండ్రులు రత్నం..మాణిక్యం..సో గ్రేట్.. మీరు రత్నం అమ్మా..మీరు మా రామనాథం గారి మాణిక్యం.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- **మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్**
- **ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకి మంజూరు ప్రతాలు అందజేసిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.28) జనసముద్రం న్యూస్**

మేడ్చల్ మున్సిపల్ లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు ప్రతాలు ఇవ్వడానికి మున్సిపల్ కమిషనర్ సత్య ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ విచ్చేసి మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింహులు యాదవ్,జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ మాజీ చైర్మన్



మర్రి దీపిక నర్సింహా రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ రమేష్,పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,గోమారం రమణ రెడ్డి,సాయిపేట్ శ్రీనివాస్ లతో పాటు మాజీ కౌన్సిలర్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పలువురు నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకి మంజూరు ప్రతాలు అందజేశారు.ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 5 లక్షలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని బట్టి లబ్దిదారులకు ప్రతి సోమవారం చెల్లింపులు జరుగుతున్నాయని,మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడతల్లో ఇందిరమ్మ లబ్దిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోని జమ చేస్తున్నాం.బేస్మెంట్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు,గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత 1లక్ష25 వేలు,స్లాబ్ పూర్తయిన తర్వాత 1లక్ష75 వేలు,మిగిలిన పనులు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు విడుదల చేస్తున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మన నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని,పలు ఇండ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని,మిగతా ఇండ్లను కూడా త్వరలో ప్రారంభించి పూర్తి చేయాలని లబ్దిదారులకు తెలియజేశారు,పలు సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి ఇండ్లు రాలేవని,ఇది నిరంతర ప్రక్రియ అని,ఇంకా అర్హులైన వారు ఎవరు ఉన్న వారందరికీ ఇండ్లు కేటాయించడానికి కృషి చేస్తామని తెలిపారు.

# ఎడతెరిపి లేని వర్షంలో కూడా శోభాయమానంగా మొదలైన గణపతి నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజు

**జనసముద్రం న్యూస్ కొత్తగూడ ఆగస్టు 28 2025**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని గ్రామాల్లో పల్లె పల్లెలో వినాయక చవితిగణపతి విగ్రహాలు వెలిశాయి భక్తిశ్రద్ధలతో భక్తులు గణపతి దేవునికి మండపాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి భక్తి భావాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమాలలో గ్రామాల్లోని యువజన సంఘం యువకులు సామూహికంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను రెండవ రోజు గ్రామంలోని యువకులు నిర్విఘ్నంగా నిర్వహించారు మండలంలోని రామన్నగూడెం గ్రామంలో యువకులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి ప్రత్యేకమైన మండపాన్ని ఏర్పాటు చేసి వినాయకుడిని ప్రతిష్టించిన రెండవ రోజుపూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు గుగ్గిళ్ళ వేణుగోపాల్ ఈసం సుధీర్ ఈసం రాకేష్ సుంచ శివకుమార్ ఈసం లోహిత్ ఈసం రాజు సుంచా అనిల్ కుమార్ సుంచ వీరేంద్ర వర్మ



గ్రామ పెద్దలు మహిళలు యువతులు బాలికలు అందరు పాల్గొని వారి భక్తి భావాన్ని చాటుకున్నారు

# ఘనంగా సామాజిక తత్వవేత్త శ్రీ నారాయణ గురు 171వ జయంతి ఉత్సవాలు

- **ముఖ్యఅతిథిగా మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.28) జనసముద్రం న్యూస్**



పీర్జాదిగూడ మునిసిపల్ కార్పోరేషన్ ప్రజా సంక్షేమ సంఘం మరియు గురు ధర్మ ప్రచారణ సభ,తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రోజున ఉదయం 10 గంటలకు మేడిపల్లి కమాన్, ప్రజా సంక్షేమ సంఘం ప్రాంగణంలో విశ్వ గురు,సామాజిక తత్వవేత్త శ్రీ నారాయణ గురు 171 వ జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ మునిసిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మరియు మేడిపల్లి మాజీ సర్పంచ్ కూతాడి నరశింహా,నాదం గౌడ్,పన్నాల శ్రీనివాస రెడ్డి,జైపాల్ రెడ్డి,శారద జ్యోతి ప్రజ్వలన చేసారు.అధ్యక్షులు తూళ్ళ బిక్షపతి గౌడ్,ప్రధాన కార్యదర్శి ఈద చెన్నయ్య,ఉపాధ్యక్షుడు దొడ్ల భాస్కర్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి మేడబోయిన బాల నరశింహా ముదిరాజ్,కోశాధికారి ఉడుతల



బాల కృష్ణ గౌడ్,కార్యవర్గ సభ్యులు దేవి సింగ్ నాయక్,పుట్టపాక కుమార్ గౌడ్,క్కల్లేం అశోక్ కుమార్ గౌడ్,సంతోష్ గౌడ్,చేరుకు శివానంద్,పల్లె శరత్,వక్తలు మొహమ్మద్ వహీద్,అఅధ్యక్షులు కుల నిర్మూలనా సంఘం,రాజేశ్ నాయక్,బహుజన నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ నారాయణ గురు యొక్క జీవిత చరిత్ర గురించి మాట్లాడటం జరిగింది.మాలవులందరి దీ ఒకే జాతి,ఒకే మతం ఒకే దైవం అని శ్రీ నారాయణ గురు అన్నారని చెప్పారు.

# ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ ఉమెన్ కాలేజ్, మహబూబాబాద్ నందు షీ టీం భరోసా అవగాహన కార్యక్రమం"

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 28

మహబూబాబాద్ జిల్లా: జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, టౌన్ పిఎస్ పరిధిలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ ఉమెన్ కాలేజ్ లో షీ టీం, భరోసా, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏ హెచ్ టి యు) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద గారు విద్యార్థినిలతో మాట్లాడుతూ: చదువు మీద దృష్టి పెట్టాలి, చెడు ఆలోచనలకు తావివ్వకూడదు. అపరిచితుల ఫోన్ కాల్స్‌కి వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదు. వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి. విద్యార్థినిల భద్రతే షీ టీం లక్ష్యం అని తెలిపారు, అలాగే మహిళలు ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుండే వేధింపులకు గురవుతున్నారని, అలాంటి సందర్భాల్లో ఎలాంటి భయం లేకుండా షీ టీంను



సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఫిర్యాదుల కోసం సంప్రదించాల్సిన నంబర్లు: అత్యవసర నంబర్: 100, షీ టీం వాట్సాప్ నెంబర్ : 8712656935 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ: 1930 అలాగే, విద్యార్థినిలు టి.సేఫ్ యాప్ ఉపయోగించడం ద్వారా ప్రయాణాన్ని సురక్షితంగా చేసుకోవచ్చని, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు.



ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ అవగాహన, పోక్సో చట్టం, మహిళా %d% బాలల రక్షణ చట్టాలు గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బిందు మాధురి మరియు సిబ్బంది, షీ టీం , భరోసా,మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 28

మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి, పదవి విరమణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ తప్పనిసరి అని అన్నారు, సుదీర్ఘకాలం రవీందర్ రెడ్డి విద్యాశాఖలో సేవలందించి రాష్ట్రస్థాయిలో మహబూబాబాద్ జిల్లాను పదవ తరగతి పరీక్షలలో మొదటి స్థానంలో నిలబెట్టినందుకు ఆయన చేసిన కృషి అమోఘమైనదన్నారు, పట్టుదల, క్రమశిక్షణ కు మారుపేరుగా ఆయన పని చేశారని గుర్తుకు చేశారు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ విద్యాశాఖ బలోపేతానికి రవీందర్ రెడ్డి ప్రణాళికా ప్రకారం పని చేశారని క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమానికి హాజరైన తదితరులు రవీందర్ రెడ్డి చేసిన కృషి సేవలపై మాట్లారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జెడ్పి సీఈవో పురుషోత్తం, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఏ డిఎస్ఎల్ఆర్ నరసింహామూర్తి, వేముల సురేష్ గ్రౌండ్ వాటర్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మెప్మా పీడీ విజయ, విద్యాశాఖ సిబ్బంది అప్పారావు, చంద్రశేఖర్ ఆజాద్, శ్రీరాములు, విజయ కుమారి, సతీష్, లచ్చి రాము, బాలాజీ, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,జెడ్పీ హెచ్ఎస్, బయ్యారం పెద్ద చెరువు లను సందర్శించిన ::

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 28

మహబూబాబాద్ జిల్లా, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, బయ్యారం మండలంలో విస్తృతంగా పర్యటించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి,లేబర్ రూమ్, వార్డులు, మందుల స్టోర్ గది, ఈడిడి, ఐపి, ఓపీ, సిబ్బంది హాజరు, మందుల స్టాక్ రిజిస్టర్లను, పరిసరాలను పరిశీలించారు, బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని (8) హెల్త్ సబ్ సెంటర్లలో పరిధిలో పెద్మాలు ప్రకారం వైద్య శిబిరాలు వైద్య కార్యక్రమాలు నిర్వహించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకొని మందులు సిద్ధంగా



ఉంచుకోవాలని అన్నారు, కేంద్రం పరిధిలోని ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ పరిశీలించాలన్నారు, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) ను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న విద్యా,బోధనలు స్వయంగా పరిశీలించి వారిని అడిగి తెలుసుకున్నారు, పిల్లల యొక్క జ్ఞానాన్ని వెలికి తీయడం కోసం ఉపాధ్యాయులు నూతన పరిజ్ఞానం వినియోగించాలని, విద్యార్థిని, విద్యార్థుల యొక్క మానసిక, ఆరోగ్య, విద్య, అంశాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు, పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా అందించాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, తరగతి గదులు, కిచెన్ షెడ్



,డైనింగ్ హాల్, టాయిలెట్స్, పరిసరాలను సానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బయ్యారం - నామాలపాడు రహదారి మధ్యలో ఉన్న లోలెవల్ కాజువే(బ్రిడ్జి)ని సందర్శించి వర్షాలు కురుస్తున్న సందర్భంలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ప్రస్తుత వర్షాల నేపథ్యంలో బయ్యారం పెద్ద చెరువును సందర్శించారు. ప్రజలను చేపల వేటకు వెళ్లకుండా చూడాలని, చెరువు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు, ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్, స్థానిక తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో, సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా మండల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలి : ఎర్రుపాలెం తహసీల్దార్, ఉషశారద

జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎర్రుపాలెం ఆగస్టు 28,



ఈ రోజు నుండి రెండు రోజుల వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం శాఖ తెలియజేసిన సందర్భంగా. ఎర్రుపాలెం, మండల ప్రజలు ఆయా గ్రామాల్లో వర్షాల కారణంగా ఎవరు బయటకు వెళ్ళరాదని తెలిపారు,వ్యవసాయ పనులకు గాని,చేపలు పట్టుటకు గాని,పశువులు, గొర్రెలను తీసుకొని గాని ఎవరూ వెళ్లరాదని,పాత ఇండ్లలో,కూలిపోయే ఇండ్లలో వారిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, వాగులు పరివాహక ప్రాంతాలైన గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్ని గ్రామ ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండాలని మీడియా ద్వారా తెలుపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు., ముఖ్యంగా కాచి చల్లార్చిన నీటిని తాగాలని, ప్రజలు ఈ వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆమె అన్నారు

# ప్రమాణస్వీకారం చేసిన రోటరీక్లబ్ నూతన కార్యవర్గం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 28

రోటరీక్లబ్ మహబూబాబాద్ డిస్ట్రిక్ - 3150 నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. స్థానిక ఆర్.సి. కన్వెన్షన్ హాల్లో మంగళవారం రాత్రి జరిగిన ఈకార్యక్రమానికి క్లబ్ పూర్వ అధ్యక్షుడు గూడూరు నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా కురవి దేవస్థానం చైర్మన్ కొర్పి రవీందర్ రెడ్డి, రోటరీక్లబ్ డీస్ట్రిక్ అసిస్టెంట్ గవర్నర్ సందసాని నరేష్, టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. మహబూబాబాద్ రోటరీక్లబ్ వ్యవస్థాపకులు మాలె నాగేశ్వరరావు, వద్దుల సురేందర్ రెడ్డి సమక్షంలో నూతన అధ్యక్షులుగా వేమిశెట్టి కిషోర్ కుమార్, సెక్రెటరీగా జంగాల విజయ్ కుమార్, ట్రెజరర్ గా శంతన్ రామరాజు చేత సందగాని నరేష్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ రోటరీక్లబ్



అంటేనే సమాజ బంధువని అన్నారు. గత పదిహేడు సంవత్సరాలుగా మహబూబాబాద్ ప్రాంతంలోని ఎన్నో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు పుస్తకాలు, బెంచీలు, సైకిళ్ళు అందజేసిన ఘనత రోటరీక్లబ్ దే అని కొనియాడారు. నిరుపేదలకు మెడికల్ క్యాంపులద్వారా వైద్య సహాయం, వికలాంగులకు కృత్రిమ అవయవాలు అందించిన గొప్ప సంస్థ రోటరీక్లబ్ అనిప్రశంసించారు. సమాజంలో ఏ సమస్య వున్నా నేనున్నానంటూ ముందుకొచ్చే రోటరీక్లబ్ సహకారం అభినందనీయమన్నారు. డాక్టర్లను, రైతులను, సమాజ సేవకులను గుర్తించి వారికి మరింత ఉత్సాహాన్నిచ్చే ఎన్నో కార్యక్రమాలు రోటరీ క్లబ్ నిర్వహించిందన్నారు. ఏదేమైనా మహబూబాబాద్ రోటరీక్లబ్ సేవలు ఇకముందు కూడా విస్తృత స్థాయిలో జరగాలని ఆకాంక్షించారు. అనంతరం నిరుపేద మహిళలు వ్యాపారం చేసుకునేందుకు జంబో గొడుగులు అందించారు. అతిథ్య ముఖ్యఅతిథులకు బొకే శాలువతో సన్మానించారు. ఇంకా ఈకార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యుల కుటుంబసభ్యులు, రోటరీక్లబ్ డిస్ట్రిక్ లీడర్లు తోర్లాల నగేష్ కుమార్, బిక్కి వెంకటేశ్వర్లు, కదారి నాగేందర్, గిరిధర్ గుప్త, సాధు మహిపాల్ రెడ్డి, బొల్లం శ్రీనివాస్, లక్ష్మీ నర్సింహారావు, జంగాల నర్సింహారావు, ముల్లంగి మోహన్ రెడ్డి, వల్లాల రమేష్, వనమాల సురేష్, దూదికట్ల సత్యం, జంగాల మంగపతిరావు, బోయినపల్లి సతీష్ రావు, అచ్చ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకనామిక్స్ అధ్యాపకుడిని వెంటనే విధులనుండి తొలగించాలి

- కళాశాలకి రెగ్యులర్ ప్రిన్సిపల్ ని నియమించాలి
- పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం




ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ ఆగస్టు 29

లక్షెట్టిపేటలోని మోడల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకనామిక్స్ బోధించే అధ్యాపకుడు బోధనలు చేయకుండా 42 రోజుల తర్వాత వచ్చి ఎగ్జామ్ పెట్టడం ఇన్ని రోజులుగా క్లాసులకు ఎందుకు రాలేదు అని ప్రశ్నించిన విద్యార్థుల్ని దూషించడం సరియైన పద్ధతి కాదు అని పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం తెలిపారు. వారు మాట్లాడుతూ ఎకనామిక్స్ లెక్చరర్ ఎగ్జామినేషన్ బ్రాంచ్ ని చేతులో పెట్టుకొని ప్రశ్నించిన విద్యార్థులకు మార్కులు తక్కువ వేయడం వంటివి చేస్తూ పక్షపాతం చూపించడం ఉపాధ్యాయ వృత్తికి అగౌరవమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగులో బోధనలు చేయకుండా విద్యార్థులకు అర్థం అయ్యే పద్ధతిలో చెప్పకపోవడం వంటివి చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నాడు ఇది విద్యార్థుల మీద తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందని తెలిపారు. విద్యార్థులు అందరూ కలిసి ప్రిన్సిపాల్ కి కంప్లైంట్ చేసిన ప్రిన్సిపాల్ పట్టించుకోకుండా లెక్చరర్ కు సపోర్ట్ చేయడం సరైన పద్ధతి కాదు అని తెలియజేశారు కాబట్టి ఎకనామిక్స్ లెక్చరర్ని విధుల నుండి తొలగించి వారి స్థానంలో నూతన నాణ్యమైన అధ్యాపకుడిని నియమించాలని అలాగే డిగ్రీ కాలేజీకి రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేకపోవడం వల్లనే సమస్యలు తలెత్తుతున్నాయని కాబట్టి వెంటనే రెగ్యులర్ ప్రిన్సిపల్ ని కళాశాలలో నియమించాలని అధికారులను డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

# ఎడతెరిపి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం ( ఆగస్టు 28)



ఈరోజు జగిత్యాల పట్టణ కేంద్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు జగిత్యాల పట్టణంలో పలుచోట్ల ప్రవహిస్తున్న వాగులను, కుంటలను పరిశీలించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టే విధంగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్న జగిత్యాల పట్టణ %బ్యూ% రఘు చందర్ మరియు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్

# తాత్కాలిక మరమ్మత్తులు సరి కాదు కొత్త బ్రిడ్జి నిర్మాణం కావాలి

- లక్ష్మిదేవిపల్లి మాజీ సర్పంచ్ కాశిరాములు

జనసముద్రం న్యూస్ ఆగస్టు 29

కరీంనగర్ జిల్లా గంగాధర

ప్రస్తుతం రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల గురువారం రోజున గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి వద్ద శిథిలావస్థ లో ఉన్న బ్రిడ్జిని పరిశీలించడానికి వచ్చిన మండల అధికారులకు మాజీ సర్పంచ్ కాశిరాములు బ్రిడ్జి కింద ఉన్న చెట్లను మరియు వరదలకు కొట్టుకువచ్చిన కర్రలను తొలగించాలని పలు సూచనలు ఇచ్చారు గతంలో భారీ వర్షాల కారణంగా నారాయణపూర్ చెరువు మత్తడి పారి వరదలు రావడం వలన బ్రిడ్జి తెగిపోయి వారం రోజుల పాటు రాకపోకలు నిలిచాయి ఇతర గ్రామాల నుండి వాహనదారులు గ్రామస్తులు వెళ్ళారు మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ తాత్కాలిక మరమ్మత్తులు చేపించి కొత్త బ్రిడ్జి నిర్మాణం కోసం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా 4 కోట్ల నిధులు మంజూరు చేయగా 28 ఆగస్టు 2023 రోజున ఆనాటి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కొత్త బ్రిడ్జి నిర్మాణం కోసం శిలాఫలకం ఏర్పాటు చేసి శంకుస్థాపన చేశారు



కాని గుత్తేదారు విద్యుత్ లైన్ ఉందని కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం వలన ప్రతి సంవత్సరం వర్షాలకు వరదలు రావడంతో బ్రిడ్జి పై ఇనుప చువ్వలు తేలి ప్రమాదకరంగా మారడం తో నెల రోజుల కింద లక్ష్మీదేవిపల్లి- నాగిరెడ్డిపూర్ సిసి రోడ్డు శంకుస్థాపన కోసం వచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గమనించి అధికారులతో మాట్లాడి తాత్కాలిక మరమ్మతులు చేయించారు సరిగ్గా ఈ రోజుకు రెండు సంవత్సరాలు పూర్తి అయినా కూడా కొత్త బ్రిడ్జి నిర్మాణం కావడం లేదని ఈ బ్రిడ్జి మీదుగా పెగడపల్లి,మల్యాల,గొల్లపెల్లి మండలాలకు ప్రయాణికుల వాహనాలు, బస్సులు,గ్రానైట్ లారీలు వెళ్లాయి కాబట్టి ప్రస్తుతం కురుస్తున్న భారీవర్షాలకు వరదలు పెరిగితే బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం ఉన్నదని శంకుస్థాపన చేసిన శిలాఫలకము ఉత్సవ విగ్రహం లాగా ఉందని తాత్కాలిక మరమ్మతులు కాకుండా కొత్త బ్రిడ్జి నిర్మాణం చేసి శాశ్వత పరిష్కారం చూపాలని లక్ష్మీదేవిపల్లి ప్రజలు,ప్రయాణికులు కోరుతున్నారు.

# కవ్వాల గ్రామంలో నీ పాలగోరీల భూ సమస్యను తేల్చాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన ఆదివాసీలు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి జన్నారం మండలం





ఆగస్టు 28 గురువారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఈరోజు పర్యటించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు వినతి పత్రం ఇచ్చిన ఆదివాసీలు గత కొంతకాలంగా కవ్వాల గ్రామంలోని పాలగోరీల వద్ద కొన్ని సంవత్సరాలుగా మా వారసత్వంగా వస్తున్న సర్వేనెంబర్ 112 లోని మా భూమిలో మేము పక్కాగా ఇళ్లను నిర్మించుకొని ఉంటే ఫారెస్ట్ అధికారులు అక్రమంగా మాపై దాడులు చేసి మేము నివసిస్తున్న ఇండ్లను కూలకొట్టారని ఎమ్మెల్యేతో వారి ఆవేదన తెలిపారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమస్యలను అధికారుల దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మీకు తగిన న్యాయం జరిగేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు అనంతరం జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డికి కూడా వారు వారి బాధలను చెప్పుకుంటూ జన్నారం మండల సిపిఎం అఖిల పక్ష సంఘాల నాయకులతో కలిసి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

శుక్రవారం ,ఆగస్టు 29.2025

# సహస్ర అపార్ట్మెంట్లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

**కోరుట్ల నియోజకవర్గం,**
**(ఆగస్టు 28 జనసముద్రం న్యూస్ ):**

మెట్ పల్లి పట్టణంలోని డి.ఎస్ టవర్స్ లో గల సహస్ర అపార్ట్మెంట్లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. వినాయక చవితి సందర్భంగా బుధవారం రోజు సాయంకాలం మట్టి వినాయక ప్రతిమను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. సహస్ర అపార్ట్మెంట్ ఉత్సవ కమిటీ చైర్మన్ బాశెట్టి హరీష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనే నినాదంతో గత ఐదు సంవత్సరాలుగా మట్టి వినాయకుని ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతోమాఅపార్ట్మెంట్లోపూజలునిర్వహించుకుంటున్నాము మా అపార్ట్మెంట్లో ప్రసాద వితరణ కార్యక్రమంలో ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసులు ప్లాస్టిక్



వస్తువులనువాడకుండాస్టీల్ప్లేట్లువినియోగించుకుంటున్నామని అన్నారు ప్రజలు యువకులు మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడవలసిందిగా కోరారు. వినాయక నవరాత్రి పూజ కార్యక్రమాన్ని ఆస్థాన పండితుడు బాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు ఈ పూజా కార్యక్రమంలో అపార్ట్మెంట్ అధ్యక్షుడు న్యాయవాది ఇనుగుర్తి సత్యనారాయణ. ప్రధాన కార్యదర్శి సంకు ఆనంద్ కోశాధికారి భీమేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సామ మారుతి దూల్చంద్ భాటియా గారిపెల్లి శ్రీనివాస్ చకినం శశాంక్.మంచాల శివకుమార్ జవ్వాజి సత్యనారాయణ కటకం ప్రసాద్ మంచాల రాజ్ కుమార్. ఇనుగుర్తి జయప్రద సామ పద్మ మంచాల జ్యోతి భాశెట్టి స్రవంతి చకినం హారిక కటకం అశ్విని అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : గంగాధర ఎస్సై వంశీ క్రిష్ణ

**జనసముద్రం న్యూస్ ఆగస్టు28 కరీంనగర్ జిల్లా గంగాధర**

ప్రస్తుతం రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మరియు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ అవసరమైతే తప్ప రోడ్డు ప్రయాణాలు చేయవద్దు మరియు ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, వరద ముంపునకు గురయ్యే రోడ్లు, వంతెనలు మీదుగా ప్రయాణించవద్దు. తెగిపడిన విద్యుత్ తీగలు, కరెంటు స్తంభాలు , ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండి వాటిని తాకవద్దని. ఏదైనాప్రమాదం జరిగితే వెంటనే విద్యుత్ సిబ్బందికి లేదా పోలీసులకి సమాచారం తెలియజేయాలని.



ఎత్తయిన ప్రదేశాల్లో ఫోన్లో మాట్లాడడం, చెట్ల కింద ఉండడం లాంటివి చేయకుండా.
శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించవద్దని. చేపలు పట్టడానికికానీ ఇతర అవసరాలకోసంకానీచెరువులు, బావులు,కుంటలు,కాలువలు వద్దకు వెళ్లరాదని.
రైతులు వ్యవసాయ పనుల కోసం బావులు, పొలాల్లోకి వెళ్ళినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి, వినాయక మండపాల దగ్గర కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలి,ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలానీ ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే డయల్ 100 చేసి పోలీసుల కి సమాచారం ఇవ్వాలనిగంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలియజేయడం జరిగింది.

# కరీంనగర్లో గణేష్ విగ్రహాల ప్రమాదంపై వస్తున్న అసత్య ప్రచారంపై పోలీసు కమిషనర్ గౌష్ ఆలం వివరణ



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఆగస్టు 28**

కరీంనగర్లో గణేష్ విగ్రహం కరెంటు తీగలకు తగిలి 9 మంది మరణించారనే వార్త పూర్తిగా అవాస్తవం అని కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు వాస్తవాలు తెలుసుకోకుండా ఈ అసత్య వార్తను ప్రచారం చేస్తున్నారని ఆయన తెలిపారు.
కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లాలో అటువంటి విద్యుత్ ప్రమాదం ఏదీ జరగలేదని స్పష్టం చేశారు. నాలుగు నెలల క్రితం కోరుట్లలో గణేష్ విగ్రహాల తయారీ సందర్భంగా జరిగిన ప్రమాదాన్ని కొంతమంది ఇప్పుడు ఫార్వర్డ్ చేయడం వలన అది కరీంనగర్లో జరిగినట్టుగా తప్పుడుప్రచారంజరుగుతోందనిఆయనవివరించారు.
ప్రజలందరూ ఇలాంటి తప్పుడు కథనాలను నమ్మవద్దని, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.
వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.
ముఖ్యంగా సోషల్ మీడియా వేదికల్లో నకిలీ వార్తల పట్లప్రజలుఅప్రమత్తంగాఉండాలని ఆయన కోరారు.

# చట్టానికి అందరూ సమానం ఎంత పెద్ద అధికారి అయిన చట్టం ముందు తల వంచాల్సిందే: జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 28.నల్గొండ జిల్లా**

జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ (ఎన్ సి ఎస్ టి) సభ్యుడు హుస్సేన్ నాయక్ గారి నేతృత్వంలో, హైదరాబాద్లోని దిల్కుశా గెస్ట్ హౌస్, రాజ్ భవన్ సమీపంలో నేడు ఒక విచారణ నిర్వహించబడింది. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ( ఎస్ పి) కమిషన్ ముందు హాజరయ్యారు.
ఈ విచారణ, కేతావత్ బాబురామ్ నాయక్ (రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గిరిజన సంక్షేమ సంఘం) సమర్పించినఫిర్యాదునుఅధికారికంగాపరిశీలించడం కోసం నిర్వహించబడింది. ఫిర్యాదులో, నల్గొండ జిల్లాలోని పోలీస్ అధికారి ఒకరి చేత గిరిజన సమాజానికి చెందిన మూడవత్ బాబు మరియు



ఆయన తండ్రి మూడవత్ రెడ్యా నాయక్ పై జరిగిన అఘాయిత్యాలకు సంబంధించిన వివరాలు ఉన్నాయి.
విచారణ అనంతరం, కమిషన్ సభ్యులు "చట్టానికి అందరూ సమానం. ఎంత పెద్ద అధికారి అయినా, చట్టంముందుతలవంచాల్సిందే" అని స్పష్టం చేశారు. కమిషన్ తదుపరి విచారణను ఒక నెల తర్వాత నిర్వహించనున్నట్లు ఆదేశించింది.
ఆ విచారణకు సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.
ఈ సందర్భంగా, కేతావత్ బాబురామ్ నాయక్ మాట్లాడుతూ, "న్యాయం గెలుస్తుందనే నమ్మకం ఉంది. ఎస్టీ కమిషన్పై మాకు సంపూర్ణ విశ్వాసం ఉంది.ఎస్ఐపైతప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని కమిషన్ హామీ ఇచ్చింది.
గిరిజనుల హక్కుల పరిరక్షణలో ఈ విచారణ ఒక మైలురాయి అవుతుంది" అని పేర్కొన్నారు.

# బండి సంజయ్ నిధుల సహకారంతో ఇస్లాంపూర్ గ్రామంలో ప్రజల మంచినీటి కోసం వేయించిన బోర్



**జనసముద్రం న్యూస్ ఆగస్టు28**
**కరీంనగర్ జిల్లా గంగాధర**

గంగాధర మండలం హిందూపూర్ ( ఇస్లాంపూర్) గ్రామంలో త్రాగు నీటి సమస్యను గంగాధర మండల బిజెపి శాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకుపోవడంతో వారి సహకారంతో గ్రామంలో గురువారం మంచి నీటి బోరు వేయడంతొ గ్రామ ప్రజలు బండి సంజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ మాట్లాడుతూ
గతంలో గంగాధర మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలలో సహకరించిన శ్రీ బండి సంజయ్ కుమార్ ఈరోజు ప్రజల తాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని (ఇస్లాంపూర్) హిందూపూర్ గ్రామంలో బోరు వేయడం కోసం సహకరించిన బండి సంజయ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ
గంగాధర మండలంలో వివిధ గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది అని రాబోయే రోజుల్లో కూడా ప్రతి గ్రామంలో బండి సంజయ్కుమార్సహకారంతోఅభివృద్ధికార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్ , యువ మోర్చా మండల అధ్యక్షులు దయ్యాల ప్రణయ్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు తాళ్ల రాజశేఖర్, దయ్యాల పరుశురాం, సుంకె రవి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కవ్వంపల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీ లు

**జనసముద్రంన్యూస్ కరీంనగర్ జిల్లా ఆగస్టు 28**

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు, మానకొండూర్ఎమ్మెల్యేడాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్ రావు(కరీంనగర్), దరిపెల్లి రాజేశ్వర రావు (జుక్కల్), తెలంగాణ రాష్ట్ర సహకార నూనె గింజలు, పెంపకం దారుల సమాఖ్య చైర్మన్ జంగా రాఘవరెడ్డి పరామర్శించారు. తొమ్మిది రోజుల కిందట ఎమ్మెల్యే రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం అనారోగ్యంతో మరణించగా గురువారం కరీంనగర్ లోని వాల్మీకి నగర్ లోగల కవ్వంపల్లి నివాసానికి ఇచ్చేసి రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
అలాగే కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, దిండిగాల మహేశ్, కర్ర సూర్య శేఖర్, మిడిదొడ్డి నవీన్ కుమార్, భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఆ పార్టీ నాయకులు దండు కొమరయ్య, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మ్యాడ వెంకటరెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, ఇనుగాల అనిల్, కరివేద మహిపాల్ రెడ్డి, రామగుండం ఎన్టీపీసీ రిటైర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆరెపల్లి రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు రమేష్, ఎస్ ఎల్ గౌడ్, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస రావు, పులి కృష్ణ, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, కొండల్ రావు, తిరుమల్ రెడ్డి తదితరులు



కూడా కవ్వంపల్లిని పరామర్శించారు.

# నారాయణపూర్ రిజర్వాయర్ ని పరిశీలించిన మండల అధికారులు

**జనసముద్రం న్యూస్ ఆగస్టు28 కరీంనగర్ జిల్లా గంగాధర**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల గంగాధర మండలంలో ని నారాయణపూర్ రిజర్వాయర్ కట్టను పరిశీలించిన అనంతరం సితిలావస్థలో ఉన్న లక్ష్మిదేవిపల్లి బ్రిడ్జి ని పరిశీలించి భారీ వర్షాలకు వరదలు వస్తే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, స్థానిక ఎస్సై వంశీకృష్ణ, ఎమ్మార్వో రజిత ,ఎంపీడీవో రాము అధికారులు అందరూ కలిసి పరిశీలించడం జరిగింది.



# నర్మాలలో బండి సంజయ్ - కేటీఆర్ ముఖాముఖి



**జనసముద్రంన్యూస్ కరీంనగర్ జిల్లా ఆగస్టు 28**

నర్మాల వరద బాధితులను పరామర్శించే క్రమంలో ఆసక్తికర దృశ్యం చోటుచేసుకుంది. బాధితులను పరామర్శించిన అనంతరం బయలుదేరుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కాన్వాయ్ వద్దకు మాజీ మంత్రి కేటీఆర్ చేరుకున్నారు. వాహనం దిగిన బండి సంజయ్ కేటీఆర్ కు అభివాదం చేశారు."బాగున్నారా?" అంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.
"కష్టపడుతున్నావ్" అంటూ కేటీఆర్ స్పందించగా, ఆ తరువాత బాధితులను పరామర్శించేందుకు కేటీఆర్ వెళ్లిపోయారు.

# అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షులు, కార్యదర్శుల ఏకగ్రీవంగా ఎన్నిక

**చింత పల్లి మండలం,అల్లూరి జిల్లా**
**జనసముద్రం న్యూస్,జిల్లా ఇంచార్జి తేది ఆగస్టు 28**

అల్లూరి జిల్లా చింత పల్లిలో అంగన్వాడీ యూనియన్. అధ్యక్షులుగా. కంకిపాటి రాములమ్మ. ప్రధాన కార్యదర్శిగా. గెమ్మిలి ఇందుమతి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా. కోశాధికారిగా. సత్యవతి తో పాటు ఐదుగురు ఉపాధ్యక్షులు. ఐదుగురు సహాయ కార్యదర్శులు. 23 మంది కమిటీ సభ్యులతో ఎన్నిక జరిగింది. అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం స్థానిక సమస్యలపై అందర్నీ ఒక తాటి మీద తీసుకొచ్చి పోరాటం చేయటానికి వెనకాడ బొమ్మని చెప్పారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా. పెంటమ్మ. సలహాదారులుగా. బోనంగి చిన్నయ్య పడాల్ ఉండనున్నారు.



# ఎరువులకోసం రైతులకు బాధలు తప్పేటట్టు లేవు



**రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం జనసముద్రం న్యూస్:**

హైతాబాద్ కార్పొరేట్ బ్యాంక్ దగ్గర యూరియా కోసం రైతులు ఆందోళన చెందుతున్నారు మూడు నాలుగు రోజులుగా ఎరువులకోసం ఎదురుచూస్తున్న రైతులు యూరియా దొరక్కకపోవడం తో తెగ ఇబ్బందులు పడుతున్నారుతెల్లవారుజామున వచ్చి లైన్లు కడుతున్నారు అయినాదొరకట్లేదుఅనిరైతులుఆందోళనచెందుతున్నారు.

# కొండమమల్లే పల్లి మండల కేంద్రంలో జనహిత మార్నింగ్ వాక్ విత్ పీపుల్ :ఎమ్మెల్యే నే నావత్ బాలు నాయక్





- గ్రామ స్వరాజ్యం స్వప్నం కాబోతుంది
- ప్రజా ప్రభుత్వం చేస్తుంది దాన్ని సాకారం
- ప్రగతి దారి పడుతున్న పల్లెలు, పట్టణాలు
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జనసముద్రం న్యూస్, ఆగస్టు 28**

కొండమమల్లే పల్లిమండల కేంద్రంలో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పర్యటించి,గ్రామ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరిస్తున్న దేవరకొండ నియోజక వర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ వివిధ వార్డులలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకోని తక్షణమే పరిష్కారం చేయాలని అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాలనాయకులు, మండల ముఖ్య నాయకులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎన్ ఎస్ యూ ఐ. నాయకులు, అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సముద్రంలా మారిన పెదవేడు గ్రామం లోని SC వాడ రోడ్డు



**: షాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా జన సముద్రం న్యూస్:**

పెద్దవేడు గ్రామం లోని రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయి. ఎవరు పట్టించుకునే నాధుడే లేరు అంటున్న గ్రామ ప్రజలు. అధికారులకు పట్టించుకోవడం లేదు ఎక్కడ చూసిన గుంతలు గుంతలుగా అయి నీళ్ళు నిలిచాయి మంచిగా ఉన్న రోడ్డును CC. రోడ్డు వేస్తాం అని ట్రాక్టర్ తో తోవించి కొన్ని నెలలు గడుస్తున్నాయి. కనీసం మట్టి తో కూడా పూడ్చలేరు అని అంటున్నారు గ్రామ ప్రజలు. కనీసం వినాయక మండపానికి వెళ్లేందుకు కూడా చిన్న పిల్లలు భయపడుతున్నారు అని అంటున్నారు గ్రామస్థులు.

fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# ఆరోగ్య ఉప కేంద్రం సేవలు . అందని ద్రాక్ష వైద్యం




(రాజుపాలెం మండల) (జన సముద్రం):

కేంద్రమైన . కె.ఎల్ రావుపులిచింతల . నిర్వాస్తులు.. కోసం ఆరోగ్య ఉప కేంద్రాన్ని పేరుకే ఇక్కడ ఉన్నది వైద్యం సిబ్బంది గానీ వైద్యంగానే అందించిన దాఖలు లేవు పులిచింతల ప్రాజెక్టు కోసం పొలాలు ఇళ్లను సర్వం కోల్పోయి ఇక్కడ నిర్వాస్తులువై ఉన్నాము ఇక్కడ వసతులు సాలిసాలని ఉపాధి గా మిగిలింది కనీసం వైద్యానికి కూడా నోసుకొని పరిస్థితులు ఏర్పడ్డాయి మండల కేంద్రము అయినప్పటికీ ముసలి వాళ్లు పీహెచ్సీ వెళ్ళలేని పరిస్థితి ఆరోగ్య ఉప కేంద్రం ఉన్నప్పటికీ ఎప్పుడూ మూయబడే ఉంటుంది ఎవరు ఎక్కడ ఉంటారో తెలియదు వైద్యం అన్నం ద్రాక్షాలా మారింది సంబంధిత జిల్లా వైద్యాధికారులు స్పందించి పులిచింతల నిర్వస్తులైన కేంద్రమైన ఆరోగ్య ఉప కేంద్రం పనిచేసేలా చర్యలు చేపట్టాలని నిర్వహిస్తులు కోరుతున్నారు

# ఒంటిమిట్టమండలానికి 50 గోకులం షెడ్లు మంజూరు




ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 28:

ఒంటిమిట్ట మండలానికి 50 గోకులం షెడ్లు మంజూరయ్యాని తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్ట మండల కార్యదర్శి బొబ్బిలి రాయుడు ఒక ప్రకటన లో తెలిపారు. మండల పరిధిలోని కోళ్ళు, గొర్రెలు, మేకలు, ఆవులు, ఎనుములు గల గోకుల షెడ్లు నిర్మించుకోవడానికి ఆసక్తి కలిగిన రైతులు తమ దరఖాస్తులను ఒంటిమిట్ట వెటర్నరీ( పశు సంవర్ధక శాఖ ) కార్యాలయం నందు అందజేయాలన్నారు. ఒంటిమిట్ట మండలానికి 50 గోకుల షెడ్లు మంజూరు అయ్యాయి కాబట్టి మండల రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు

# .సారథ్యం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## భాజపా మండల ఇన్చార్జ్ చిటికిన రమేష్



జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఆగస్టు 28,

ఏలూరు జిల్లా,కొయ్యలగూడెం మండల, కొయ్యలగూడెం గ్రామంలో కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపేందుకు ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రథసారథి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సారథ్యం కార్యక్రమం అన్ని జిల్లాల్లో విజయవంతం అవుతుందని సారథ్యం కార్యక్రమం ద్వారా పార్టీలో నూతన ఉత్తేజాన్ని నెలకొల్పడం జరుగుతుందని కార్యకర్తలకు భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్న రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారథ్యం యాత్ర ఏలూరు జిల్లాలోకి సెప్టెంబర్ మూడవ తేదీన వస్తుందని టీ నర్సాపురం మండలం భారతీయ జనతా పార్టీ సారథ్యం కార్యక్రమం ఇన్చార్జి చిటికిన రమేష్ అన్నారు ఈ కార్యక్రమానికి టీ నర్సాపురం మండలం నుండి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు గురువారం మండల పార్టీ అధ్యక్షులు దమ్మిశెట్టి సాయి విశ్వనాధ్ అధ్యక్షతన మక్కిన వారి గూడెం లో పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మండల పార్టీ సమావేశంలో రమేష్ పాల్గొని పలు అంశాలపై చర్చించారు సుమారు టి నరసాపురం మండలం నుండి 150 మంది కార్యకర్తలు సారథ్యం కార్యక్రమానికి హాజరవుతున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు సాయి విశ్వనాధ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం హరిబాబు డి కేశవరావు ఎం శ్యాంసుందర్రావు సాదు వరప్రసాద్ పి పూర్ణచంద్రరావు కే శ్రీలత సిహెచ్ వినయ్ కె రవీంద్ర బి సత్యనారాయణ కె గంగాధరరావు ఎం విష్ణు ఎస్ సురేష్ ఎస్ సత్యనారాయణ ఎస్ శ్రీను నాగార్జున బి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వీరమ్మ కాలనీలో వెల్డింగ్ షాపులో బంగారు చోరీ



(జన సముద్రం) (రాజుపాలెం)

రాజుపాలెం మండలం కొండమోడు విరమ్మ కాలనీ చోరీ జరిగిన సంఘటన కొండమోడు వీరమ్మ కాలనీలో జరిగింది
రాజుపాలెం ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి అర్ధరాత్రి ఇంటి తాళాలు పగలగొట్టి గుర్తు తెలియని దుండ
కాలనీలో అర్ధరాత్రి గుత్తా రమేష్ అనే వెల్డింగ్ షాప్ ఇంట్లో బంగారం నగదు దోచుకుని వెళ్లిన ఎస్సై తెలిపారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఆయన అన్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

# క్షతగాత్రుడిని కాపాడిన ఎమ్మెల్యే ద్వారక నాథ్ రెడ్డి

జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఆగస్టు 28:-



బి.కొత్తకోట మండలం కాండ్లమడుగు క్రాస్ వద్ద గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. నియోజకవర్గ పర్యటనకు వెళుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితుణ్ణి గుర్తించారు.వెంటనే స్పందించి బాదితున్ని కాపాడేందు కుతనసిబ్బందితోప్రధమచికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం వెంటనే తన సొంత వాహనంలో మదనపల్లె సర్వజన ఆసుపత్రికి తరలించారు.
ప్రమాదంలో గాయపడ్డ బాధితుడు మదనపల్లికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.

# మిథున్ రెడ్డి గారికి త్వరగా బెయిల్ రావాలి పీలేరు లో వైస్సార్ సీపీ శ్రేణులు పూజలు

జనసముద్రం న్యూస్, మదనపల్లి (పీలేరు), ఆగస్టు 28:-



అక్రమ నిర్భంధం నుండి ఎంపీ మిథున్ రెడ్డి కడిగిన ముత్యం లా ఆయురారోగ్యాలతో త్వరగా బెయిల్ మంజూరు అయి జైలు నుండి బయట రావాలని పీలేరు పట్టణం లోని సాయిబాబా గుడి నందు పీలేరు సర్పంచ్ షేక్ హబీబ్ బాషా,వార్డుమెంబర్లు ఉదయ్, మల్లికార్జునరెడ్డి, కాలేషా, సచిన్, సాంబశివారెడ్డి, శ్రీనాథ రెడ్డి, విక్టరీ వెంకటరమణా రెడ్డి,పిక్క రమణ, పరమేష్, అభిద్ తదితరులు సాయిబాబా స్వామి కి పూజలు చేసి ప్రార్థించారు.

# నేడు జరిగే “స్త్రీ శక్తి” ఉచిత బస్సు ప్రయాణం విజయోత్సవ సభను జయప్రదం చేయండి..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



జనసముద్రంన్యూస్, మాచర్ల , ఆగస్టు 28:

సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన “స్త్రీ శక్తి” ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి.., అక్కాచెల్లెమ్మ లకి అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్ కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ అక్కాచెల్లెళ్ళు తో మండల కేంద్రమైన కారంపూడి లోని ఆర్&బి బంగ్లా ఎదురుగా నేడు అనగా 29.8.2025 శుక్రవారం ఉదయం 10.30ని.లకి నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. నియోజకవర్గం లోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరిపిన రైల్వే కోడూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

## పాములపాటి వెంకట సుబ్బా నాయుడు జ్ఞాపకార్థం వీరి కుమారుడు సుబ్బరాయుడు నాయుడు చేతుల మీదుగా విద్యార్థుల కు బహుమతులు అందజేత




అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
ఆగస్టు 28 జనసముద్రం న్యూస్

రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించటం జరిగింది.
ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్యం మానసిక ప్రశాంత కొరకు క్రీడలు అవసరము అని తెలిపారు.ముఖ్య అతిథి గా కోడూరు ప్రముఖ సంఘ సేవకులు శ్రీ పాములపాటి సుబ్బరాయుడు నాయుడు మాట్లాడుతూ మా అన్నగారైన కీర్తి శేషులు శ్రీపాములపాటి వెంకట సుబ్బానాయుడు జ్ఞాపకార్థం డిగ్రీ కళాశాల విద్యార్థులను ప్రోత్సహించుటకు నగదు బహుమతిని ప్రతి సంవత్సరం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కళాశాల లో నిర్వహించిన 100 మీటర్ల పరుగు పందెం మరియు చెస్ పోటీలలో విజేతలైన విద్యార్థులకుప్రిన్సిపాల్
మరియు శ్రీ సుబ్బారాయుడు నాయుడు చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రమేష్, ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ శ్రీ జి.దయానందం కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కుమారి ఏ.శ్రావణి కళాశాల యన్.ఎస్. ఎస్.కో ఆర్డినేటర్ శ్రీ దాసరి మోషే కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# ముక్కా వారి దెబ్బ...!! వైసీపీ గుండెల్లో రప రఫా..!

**- వైసీపీ నాయకులకు.. ఆలోచించుకోవడానికి, సమయం లేదు మిత్రమా".. అన్నట్లుగా వైసిపి కొండలని పిండి చేస్తున్న ముక్కా..!!**
**- ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్న పాటూరు శ్రీనివాసులు రెడ్డి మరియు ముగ్గురు ఎంపీటీసీలు,ఇద్దరు సర్పంచులు వారితో పాటు 650 కుటుంబాలు**
**- టీడీపీ పార్టీ ఇంచార్జ్ “కూడా” చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి నేతృత్వంలో.. ఎన్నడూ లేని విధంగా భారీగా పసుపు తీర్థం పుచ్చుకున్న 650 కుటుంబాలు**
**- ముక్కా రూపానంద రెడ్డి సారథ్యంలో సైకిల్ కు జై అన్న చిట్వేల్ కేఎస్ అగ్రహారం,తుమ్మకొండ, కె కందులవారిపల్లి మరియు పలు గ్రామాలు**
**- వైసీపీ కి బాయ్ బాయ్... సైకిల్ జై అంటున్న చిట్వేల్ మండలం నేతలు**
**- ప్రభుత్వం మీద, ముక్కా రూపానంద రెడ్డి పై.. నమ్మకంతో సైకిల్ కి జై అన్న చిట్వేల్ మండలం లోని ఎంపీటీసీలు మరియు సర్పంచులు**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
ఆగస్టు 28 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని చిట్వేల్ మండలంలొ టీడీపీ బలపడుతోంది.. . కే ఎస్ అగ్రహారం లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వైసీపీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు టీడీపీలో చేరారు.
రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సారథ్యంలో, పాటూరు శ్రీనివాసుల రెడ్డితో పాడు వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో చిట్వేల్ ఎంపీటీసీ బండారు గుండయ్య గారు, కే ఎస్ అగ్రహారం ఎంపీటీసీ మొట్టయ్యగారి సుబ్రహ్మణ్యం రెడ్డి , కంప సముద్రం ఎంపీటీసీ తుంగ కోటేశ్వర్ నాయుడు , కే ఎస్ అగ్రహారం సర్పంచి చేతిపట్టు ప్రసాద్ రెడ్డి , తుమ్మకొండ సర్పంచ్ పులిగంటి రెడ్డియ్య ,కస్తూరి ఓబయ్య నాయుడు , మరియు చింత సత్యానంద రెడ్డి , నాగిరెడ్డి గిరిధర్ రెడ్డి , నాగిరెడ్డి కరుణాకర్ రెడ్డి ,నాగిరెడ్డి చెంగల్ రెడ్డి ,క్రిష్ణయ్య , రమణాయాదవ్,, టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.వీరితో పాటుగా కే ఎస్ అగ్రహారం నుండి 300 కుటుంబాలు , కె కందలవారిపల్లి నుండి 50 కుటుంబాలు, చిట్వేల్ నుంచి 100 కుటుంబాలు మరియు తుమ్మకొండ నుంచి 200 కుటుంబాలు పసుపు తీర్థం పుచ్చుకున్నాయి. ఈ భారీ చేరికలు ప్రజల్లో కూటమి పట్ల పెరుగుతున్న నమ్మకానికి ప్రతీకగా అందరూ భావిస్తున్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన నేతలకు ముక్కా రూపానంద రెడ్డి పసుపు కండువా కప్పి స్వాగతం పలికారు. మొక్క రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజల అభిమానం, అభివృద్ధి పట్ల అంకితభావం, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం పురోగమిస్తుందనే నమ్మకంతో నేతలు టీడీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. అలాగే గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మరుగున పడిపోయిన పలు ప్రాజెక్టులు మరియు రోడ్లు త్వరలోనే అవి కుడా పూర్తవుతాయని ఆయన పేర్కొన్నారు. పంతగాని నరసింహ ప్రసాద్ , జయప్రకాశ్ ,మరియు పలు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు, పాల్కొన్నారు.

# నేడు కారంపూడి లో జరగబోయే “స్త్రీ శక్తి” భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి: మున్సిపల్ వైస్ చైర్మన్ కలివెల జ్యోతి కిషోర్



జనసముద్రంన్యూస్,మాచర్ల, ఆగస్టు 28

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల్లో కీలక పథకమైన “స్త్రీ శక్తి” పథకాన్ని విజయవంతంగా అమలు చేసి మహిళామణులకి ఆర్థిక భరోసాను చేకూర్చిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, నారా లోకేష్ బాబుకు, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి కృతజ్ఞతలు తెలిపేందుకు మహిళలచే కారంపూడి మండల కేంద్రంలోనేడు(29.8.2025,శక్రవారం)నిర్వహించ నున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ కలివెల జ్యోతి కిషోర్ కోరారు. ఈ సందర్భంగా గురువారం వైస్ చైర్మన్ జ్యోతి మాట్లాడుతూ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో 90శాతం అమలయ్యాయని, ఒక ఏడాది కాలంలోనే ప్రజలకు సంతృప్తికరమైన సంక్షేమాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందించిందని వివరించారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేసి, ఆడపడుచుల ఆర్థిక ప్రగతికి చేయూత అందిస్తామని వైస్ చైర్మన్ జ్యోతి అన్నారు.
ఈభారీబహిరంగసభకు మాచర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, మాచర్ల పురపాలక సంఘ వైస్ చైర్మన్ కలివెల జ్యోతి కిషోర్ పిలుపునిచ్చారు.

# రెవిన్యూ అధికారులు న్యాయం చేయలేదని విషం తాగి మహిళ ఆత్మహత్యాయత్నం

జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఆగస్టు 28:



తండ్రి పేరున ఉన్న పట్టా భూమిని పెద నాన్న, ఆయన కొడుకు కబ్జా చేశారు. కొలిసి భాగం పెట్టించండని కాళ్ళు అరిగేలా రెవిన్యూ అధికారుల చుట్టు తిరుగుతున్న మహిళకు, రెవిన్యూ అధికారులు న్యాయం చేయకుండా మోసం చేస్తున్నారు. డబ్బు అధికార బలం ఉన్న సీతప్పకే రెవిన్యూ సిబ్బంది వత్తాసుపలికి తనకు తీరని న్యాయం చేస్తున్నారు. ఇక ఎప్పటికి నాకు న్యాయం జరగదు. అందుకే అధికారుల సమక్షంలోనే చచ్చి పోవడానికి విషం తాగానని ఓ బాధితురాలు ఆరోపించడం గురువారం అన్నమయ్య జిల్లాలో తీవ్ర కలకలం రేపింది. మదనపల్లె మండలం, కొత్తవారిపల్లె గ్రామం, గాజులవారిపల్లెలోఉంటున్న కృష్ణప్ప కుమార్తె(33)కు, రామసముద్రం మండలం, బలిజిపల్లెలో రెండు ఎకరాలకు పైగా తండ్రి పేరుతో వ్యవసాయ భూమి ఉంది. ఆ భూమిని తన పెద్ద నాన్న గజ్జల వెంకటరమణ, ఆయన కొడుకు గజ్జల సీతప్ప కబ్జాచేసిస్వాధీనంలో ఉంచుకొన్నారని ఆరోపించింది. తన తండ్రి పేరుతో ఉన్న భూమిని తనకు భాగం ఇవ్వకుండా సీతప్ప వేదిస్తున్నాడని, ఏడాదన్నర కాలంగా పలు మార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికతో పాటు, తహశీల్దార్ లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. డబ్బు, అధికార బలానికి తలొగ్గిన రెవిన్యూ అధికారులు సీతప్పకే సపోర్టు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. గురువారం భూ సర్వే చేస్తున్నామని పిలిసి సీతప్పకే వత్తాసు పలకడంతో తనకు ఇక న్యాయం జరగదని విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపింది. అధికారుల సమక్షంలో ఆత్మహత్యకు యత్నించిన బాధితురాలని కుటుంబీకులు వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు.ఘటనపైఉన్నతాధికారులు స్పందించి బాధితురాలు మంజులకు న్యాయం చేస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి బ్యాటరీ కార్ బహుకరణ.





జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
ఆగస్టు 28 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు, వృద్ధులు ,వికలాంగులు వచ్చు భక్తుల సౌకర్యార్థం. స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కు సుమారు ?6 లక్షల విలువ గల బ్యాటరీ కార్ ను విరాళంగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎన్ వి ఎస్ వి మూర్తి కి అందజేశారు. రిబ్బన్ కట్ చేసి టెంకాయలు కొట్టి బ్యాంక్అధికారులు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి బ్యాటరీ కార్ ను ప్రారంభించారు. అనంతరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉప ప్రధాన నిర్వాహకులు సీతాక్షి సింగ్ స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి ప్రసాదాల ను శేష వస్త్రాన్ని సమర్పించారు .అనంతరం ఆలయ ఏవో స్వామివారి జ్ఞాపికను అందించారు.
ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పి.కళిదాసు , ప్రాంతీయ మేనేజర్ ఏలూరు లంక శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్తుటికి మీనా రావు, బ్రాంచ్ మేనేజర్ పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి దాత.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఆగస్టు 28 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి పోతవరం వాస్తవ్యులు శింగుదాసు మంజుల దంపతులు 1,00,000 /-రూపాయలు శాశ్వతం అన్నదాన ట్రస్ట్ కి విరాళముగా గురువారం నాడు శ్రీ స్వామి వారి దేవస్థానం సూపర్నెంట్ సుబ్రహ్మణ్యం కి అందజేశారు .అనంతరం దేవస్థానం పండితులు దాతల పేర్లు పై ప్రత్యేక పూజలు జరిపారు. తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వచనం అందించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి దాత.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఆగస్టు 28 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి హనుమాన్ జంక్షన్ వాస్తవ్యులు తుమాటి ధన రంగారావు దంపతులు 1,00,002 /-రూపాయలు శాశ్వతం అన్నదాన ట్రస్ట్ కి విరాళముగా గురువారం నాడు శ్రీ స్వామి వారి దేవస్థానం సూపర్నెంట్ కే వి డి ప్రసాదు కి అందజేశారు .అనంతరం దేవస్థానం పండితులు దాతల పేర్లు పై ప్రత్యేక పూజలు జరిపారు. తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వచనం అందించారు.

## మోటార్ సైకిల్ దొంగ అరెస్టు



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 28**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పరిసర ప్రాంతాలలో ఇటీవల జరిగిన వరస మోటార్ సైకిల్ దొంగతనాలు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్లో వాహనదారులు ఫిర్యాదులుపై కేసు నమోదు జరిగాయి. భక్తుల, స్థానికుల వాహనాలు కొద్దికాలంలోనే చాలా బైకులు దొంగలించడంతో పోలీసు వారు కేసును సవాలుగా తీసుకున్నారు. జిల్లా ఎస్పీ కే ప్రదీప్ శివకుమార్ ఆదేశాల ప్రకారం ఎడిషనల్ ఎస్పీ కే సూర్యచంద్రరావు, డి ఎస్పీ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ యూ జే విల్సన్, ద్వారకాతిరుమల ఎస్సై టి సుధీర్ తమ సిబ్బందితో కలిసి 27వ తేదీ సాయంత్రం ద్వారకాతిరుమల నుండి వెంకటకృష్ణాపురం గ్రామం మార్గంలో పాడుపడిన రేకుల షెడ్ లో ఉన్న చాట్రాయి మండలం పోలవరం గ్రామానికి చెందిన కోట రవి అనే ముద్దాయిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి నాలుగు మోటార్ సైకిల్ స్వాధీనపరుచుకున్నారు. ముద్దాయి కోడిపందాలు పేకాట వంటివిన్యాసాలకు బానిసై దొంగతనాలు అలవాటు పడినట్లు ముద్దాయి పై గతంలో ఏలూరు 2 టౌన్, చాట్రాయి పోలీస్ స్టేషన్లో అనేక మోటార్ సైకిల్ దొంగతనాలు కేసులు నమోదు కాగా జైలుకు వెళ్లి వచ్చినట్లుగా విచారణలో తేలినట్లు ఎస్సై టి సుధీర్ తెలిపారు. క్రమంలో సిహెచ్ లక్ష్మీనారాయణ, వి జె ప్రకాష్ బాబు, సిబ్బంది ఉన్నారు.

## చెట్టు పడి వ్యక్తి మృతి





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఆగస్టు 28 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల మండలం సూర్యచంద్రరావు పేట సమీపంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్ర వర్షంతో చెట్టు విరిగి మీద పడిన సంఘటనలో వ్యక్తి మృతి చెందాడు. గురువారం ఉదయం బైక్ పై కుటుంబంలో కలిసి చిన్న వెంకన్న దర్శనానికి వెళ్తున్న అత్తిలి కి చెందిన కె వెంకట సుబ్బారావు మరియు భార్య కుమారుడుద్వారకాతిరుమలమండలం సూర్యచంద్రరావు పేట దగ్గరకు వచ్చేసరికి తీవ్ర వర్షానికి చెట్టు విరిగి వారి మీద పడింది. ఈ ప్రమాదంలో బండి నడుపుతున్న వెంకట సుబ్బారావు మెడపై చెట్టు బలంగా పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు హుటాహుటిన స్పందించి అతనిని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గాయపడిన వ్యక్తి మరణించాడని పోలీసులు తెలిపారు. భీమడోలు సిఐ విల్సన్ , ద్వారకాతిరుమల ఎస్ ఐ సుధీర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టును కటింగ్ చేసి అడ్డు తొలగించారు.

## 64 మంది బాధితులకు 71.24లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### క్యాంప్ కార్యాలయంలో అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను అందించిన మంత్రి మండిపల్లి



**రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్ట్ 28 :**

రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో అనారోగ్య బాధితులు వాళ్ల యొక్క ఆసుపత్రి ఖర్చులకు గాను ఎంతో ఖర్చు చేసి నీసహాయ స్థితిలో ఉండగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు మంజూరవుగా రాయచోటి నియోజకవర్గం నుండి 62 మంది లబ్ధిదారులకు 60.24 లక్షల రూపాయల చెక్కులను బాధితులకు అందజేయడం జరిగింది. అలాగే ఇద్దరు బాధితులకు రూ. 11.00 లక్షలు చెక్కులు అందించడం జరిగింది...

## వినాయకుని వద్దా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి

**చిన్నమండెం జనసముద్రం న్యూస్ ఆగస్టు 28:**

గురువారంరోజురాత్రినియోజకవర్గంలోనిచిన్నమండెంలో పలు వినాయక విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి అనంతరం కమిటీ సభ్యులు శాలువ పూలదండలతో ఘణస్వాగతం పలికారు అనంతరం నిశ్చల్ నాగిరెడ్డి గారు విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటుపలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...





## సామాన్య ప్రజలను ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి మండిపల్లి

### లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 28:**

గురువారం రోజు మధ్యాహ్నం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్ఛంతో సత్కరించి సన్మానించారు.ఇందులో భాగంగా టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో



నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు



టిడిపి తీర్థం పుచ్చుకున్నారు..

## బిఎంఆర్ బిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కడియాల లలిత్ సాగర్.



**దొనకొండ ఆగస్టు28 జన సముద్రం :**

మండలంలోని గంగదేవిపల్లి గ్రామానికి చెందిన రాజ్యలక్ష్మి ఏజెన్సీస్ అధినేత బోరిగర్ల వెంకటేశ్వర్లు ఆరవల్లిపాడు గ్రామంలో బి ఎం ఆర్ బిల్లింగ్ స్టేషన్. ఇండియన్ ఆయిల్ ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి భర్త కడియాల లలిత్ సాగర్ ముఖ్యఅతిథిగా హాజరై బి.ఎం.ఆర్ ఫిల్లింగ్ స్టేషను ప్రారంభోత్సవం చేసి ఈ ఇండియన్ ఆయిల్ పెట్రోల్‌పంప్ చుట్టుప్రక్కల ఎన్ని గ్రామాలు ఉన్నాయి అని అడిగి తెలుసుకుని బోరిగర్ల వెంకటేశ్వర్లుకు లలిత్ సాగర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ ఎంపీపీ శివ కోటేశ్వరరావు,ఒంగోలు నియోజక వర్గ పరిశీలకులు మోడీ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు,మాజీ ఏఎంసి ఛైర్మన్ వెంకటయ్య, బోరిగొర్ల ఏడుకొండలు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బషీర్ బాగ్ అమరవీరుల సాక్షిగా కరెంటు ఉద్యమం కొనసాగింపు :

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

**జనసముద్రంన్యూస్,**
**నర్సరావుపేట, పల్నాడు జిల్లా,ఆగస్టు 28:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2000 సంవత్సరం ఆగస్టు 28న జరిగిన కరెంటు ఉద్యమంలో అశువులు బాసిన అమరవీరుల సాక్షిగా రాష్ట్రంలో కరెంటు ఉద్యమాన్ని కొనసాగిస్తామని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. సిపిఐ, సిపిఎం మరియు రాష్ట్రంలోని వామపక్షాల రాష్ట్ర పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా బషీర్బాగ్ అమరవీరులకు నివాళులు అర్పిస్తూ రాష్ట్రంలో కరెంటు ఉద్యమాలకు ప్రతిన బూనాలని ఇచ్చిన పిలుపుమేరకు 28.8.2025 గురువారం పల్నాడు జిల్లా నరసరావుపేట లోని గాంధీ పార్క్ వద్ద బషీర్బాగ్ అమరవీరులకు వామపక్షాల ఆధ్వర్యంలో సంస్కరణ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు సిపిఎం నాయకురాలు శివపార్వతి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ హైదరాబాద్ బషీర్బాగ్ చౌరస్తాలో 25 సంవత్సరాల క్రితం కరెంటు ఉద్యమంలో పాల్గొన్న సిపిఐ సిపిఎం వామపక్షాలు నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి కే నారాయణ కొరటాల సత్యనారాయణ వామపక్షాల నాయకులు కార్యకర్తలు వేలాది మంది పాల్గొన్నారు ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం పోలీసులచే ఆ ర్యాలీపై విరుచుకుపడి లాఠీ జార్జి పోలీసు కాల్పులు చేసిన సందర్భంగా బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, పోలీస్ కాల్పులకు అమరులైనారని అనేక వందల మంది గాయాల పాలయ్యారని మృతి చెందిన అమరవీరుల కు నివాళులర్పించి ఆ ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రంలో మరో కరెంటు ఉద్యమాన్ని నిర్మించాలని ఆయన అన్నారు. ఎన్నికలప్పుడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు తాను అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచనని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక 15 వేల 500 కోట్ల



రూపాయల కరెంటు చార్జీలు పెంచారని అనేక అక్రమాలతో కూడిన సోలార్ ఎనర్జీ, స్మార్ట్ మీటర్ ఒప్పందాలు చేసుకున్నారని అధికారుల్లోకి రాకముందు ఈ ఒప్పందాలను రద్దు చేస్తామని అధికారంలోకి వచ్చిన తరువాత,ఆ ఒప్పందాలను అమలు చేయబోనుకోవడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే అన్నారు. ఆ ఫలితంగా రాష్ట్రంలోని ప్రజలపై కరెంటు భారాలు విపరీతంగా పడనున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలకు ప్రభుత్వ సంస్థలకు స్మార్ట్ మీటర్లు బిగించిన ఫలితంగా రెండింతలు మూడింతలు రీడింగ్ పెరిగి అధిక కరెంటు చార్జీలు కట్టవలసి వస్తున్నదని చిన్నచిన్న పరిశ్రమల వారు లబోదిబో మంటున్నారని రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో నివాస గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించిన ఫలితంగా 500 రు. లు కరెంటు బిల్లు వచ్చేవారికి 1500 రూపాయలు వస్తున్నదని గతంలో 1000 రూపాయలు బిల్లు వచ్చేవారికి మూడు వేల రూపాయలుబిల్లువస్తుందనిప్రజలుఅల్లాడిపోతున్నార ని కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలో పెంచిన కరెంటు చార్జీలు 15 వేల కోట్ల రూపాయలు ఉపసంహరించుకోవాలని ట్రూ అప్ చార్జీల పేరుతో మరో 12 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు మోపాలని ప్రయత్నించటం విరమించుకోవాలని స్మార్ట్ మీటర్లను ఎత్తివేయాలని, సోలార్ ఎనర్జీ ఒప్పందాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా సిపిఐ, సిపిఎం, యంసిపిఐయు, సిపిఐ ఎమ్మెల్ లిబరేషన్ పిడిఎమ్ పార్టీల నాయకులు ఏ మారుతీ వరప్రసాద్, రామాంజనేయులు నాయక్, రెడ్ బాష, తోట ఆంజనేయులు, వై వెంకటేశ్వరరావు తదితరు పాల్గొని నివాళులర్పించి మరో కరెంటు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు ఎం సుబ్బారావు, రంగయ్య, వైదన వెంకట్, చినజాన్ సైదా, సిపిఎం సిలార్ రామారావు ఇతర వామపక్ష నాయకులు పాల్గొన్నారు.

## గోకవరంలో పలు వినాయక మండపాలను దర్శించుకున్న కంబాల







**- ఆర్టీసీ కాంప్లెక్స్, వినాయకుడి వద్ద మండపాలకు లక్ష రూపాయలు చొప్పున రెండు లక్షలు విరాళం ప్రకటన**
**- డ్రైవర్స్ కాలనీలోని విగ్నేశ్వర యూత్ మండపం కొత్త సౌండ్ సిస్టానికి 76,000 వేలు రూపాయలు విరాళం**

**గోకవరం జనసముద్రం న్యూస్ ఆగస్టు 28:**

విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి ఆధ్వర్యంలో గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లేఅవుట్ వద్ద వినాయక చవితి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సీఎండీ లేఅవుట్ లో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద కంబాల శ్రీనివాసరావు దంపతులచే అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద కాంప్లెక్స్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణపతి మండపాన్ని కంబాల శ్రీనివాసరావుదర్శించుకున్నారు.

వినాయక మహోత్సవలకు లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. అలాగే వినాయక ఆలయం వద్ద గణపతి మండపాన్ని దర్శించుకుని, లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. అనంతరం డ్రైవర్స్ కాలనీలోని విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాన్ని దర్శించుకొని, మండపానికి కొత్త సౌండ్ సిస్టమ్ కోసం 76,000 వేలు రూపాయలు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే రామన్న దొర, దాసరి వారి వీధి, వెలం పేట, సూర్య ఫంక్షన్ హల్ రోడ్డు, సంజీవయ్య నగర్, కృష్ణుని పాలెం, బంగాళీ పేటలోని మండపాలను, దర్శించుకున్నారు. ఆయా గణపతి మండపాల వద్ద కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావుకి ఘన స్వాగతం పలికారు. మహిళలు హరతులు పట్టి, శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పసల గణేష్, నాని, పద్దరాజు, ప్రగాఢ ప్రభ, జీ.నాని, పదిలం మురళి, దోసపాటి సుబ్బరావు, దాసరి బాలు, నాగ రమేష్, వీరంజలి, మళ్ల అదిశేషు, కాకర దుర్గారావు, దోసపాటి వీరబాబు, మండే గౌతమ్, పోతుల బుల్లబ్బాయి, నందూరి దుర్గారావు, కేబుల్ రాజు, ఆయా గణపతి మండపాల కమిటీ సభ్యులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు...

# ఉపాధ్యాయునిగా ఎంపికైన కొండ జయరామ దాసుని

## ఘనంగా సన్మానించిన పెంటపల్లి సగర సంఘ సభ్యులు



**గోకవరం జనసముద్రం న్యూస్ ఆగస్టు 28**

గోకవరం మండలం పెంటపల్లి గ్రామంలోని భగీరథ కాలనీలో వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన మండపం సన్నిధిలో విఘ్నేశ్వరుని విగ్రహాన్ని కొండ కోదండరామయ్య ఏర్పాటు చేసి ఉన్నారు.

కొండ కోదండ రామయ్య మరియు నాగమణి దంపతుల కుమారుడైన కొండా జయ రామదాసు ఇటీవల జరిగిన 2025 మెగా డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ లో జిల్లాస్థాయిలో 34 ర్యాంకు సాధించి ఉపాధ్యాయునిగా ఎంపికై ఉన్నారు. ఈ సందర్భంగా భగీరథ కాలనీలో సగర సంఘ పెద్దల సమక్షంలో సగర సంఘ ప్రెసిడెంట్ వేపూరి రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గుర్రం రాజు, సాత్న బోయిన శ్రీ వెంకట జగదీష్ (మాస్టర్) గండికోట రామకృష్ణ (ఎంపీ టీ సీ) గురు భవాని అయిన నర్సింగ్ నాగన్న, భగీరథ యూత్ సభ్యులైన కొండా ముసలయ్య,సాత్న బోయిన పాండురంగ, గండికోట శ్రీను, ధనికొండ శ్రీను, జలసూత్రపు వీరబాబు, నర్సింగి వెంకన్న తదితరులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా సన్మానించారు.

# విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ వార్డ్ సభ్యులు కడారి కవిత మహేష్

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.28)జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల గ్రామంలోని గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వరుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ వార్డు సభ్యులు కడారి కవిత మహేష్ దంపతులు మరియు వారి కుమారుడు కడారి ప్రణయ్.

ఈ కార్యక్రమంలో గోల్డెన్ యూత్ సభ్యులు గడ్డం శివకుమార్,గడ్డంసుధాకర్,చినగళ్ళమహేందర్,దేవరకొండ జైపాల్,దేవరకొండ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల జిల్లా తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్)**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వస్తున్న భారీ వరద దృష్ట్యా ధర్మపురి గోదావరిని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్. ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తో కలిసి పరిశీలించారు.

**ఈ సందర్భంగా మాట్లాడుతూ**

ఎదుగు ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరిలో భారీగా వరద వస్తున్న దృష్ట్యా జిల్లా అధికార యంత్రాంగంతో తో కలిసి గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందని,గత 15 రోజులుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వరద పై రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల అధికారులతోసమీక్షనిర్వహించడంజరుగుతుందని, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు

సూచించడం జరిగిందని,ప్రజలు ఎవ్వరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని,ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు,పోలీసులుఅందుబాటులో ఉంటారని, అధికారులకు కూడా తీర ప్రాంత ప్రజలు సహకరించాలని తెలిపారు

మంత్రి తో పాటు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఈనెల 30వ తారీఖున బోనకల్లు మండల కేంద్రంగా జరగబోయే చేయూత పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయండి.





**జనసముద్రం న్యూస్ మధిర,ఆగస్టు 28,**

మేకల రాజా,ఎంఆర్పిఎస్ మధిర మండల అధ్యక్షులు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ భాగంగా వికలాంగులు,వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేయూత పెన్షన్ దారులకు, 2000 పెన్షన్ 4000కుపెంచాలని,4000 పెన్షన్ 6000 కు పెంచాలని, బోనకల్ లో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాము.

# జగిత్యాల జిల్లా భారీ వర్షాలు దృష్ట ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.



**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్ )**

వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.

జిల్లా లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన%శీ%తారం వద్ద గల వాగును, ధర్మపురి గోదావరి ప్రాంతాన్ని, రాయపట్నం బ్రిడ్జిని సందర్శించారు.

ఈ సందర్భంగా నది వద్ద ప్రస్తుత నీటి మట్టం, ప్రవాహం వేగం, సేఫ్టీ బారికేడ్లు, రక్షణ చర్యలను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి నీటి ప్రవాహం కొనసాగుతున్న దృష్ట నీటి ప్రవాహం ఉధృతంగా ఉంటుంది కావున నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి ప్రవాహాని అంచనా వేయకుండా స్నానాలు చేయడానికి నది లోపలికి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు.

వరద నీటి ఉధృతినిఅంచనావేయకుండా నదులు, కాలువలు,కుంటలు దాటే ప్రయత్నంచేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితిలో తప్ప బయటకు రాకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండాలని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాల ప్రభావం,వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా చైతన్య పర్చాలని సూచించారు

ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్.ఐ ఉదయ్ కుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# వరద ఉధృతి ప్రాంతాలను పరిశీలించిన ఎస్సై వెంకన్న మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

**బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, ఆగస్టు 28:**

పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ వర్షాల కారణంగా వరదలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గురువారం ఎస్సై పొదిలి వెంకన్న తమ సిబ్బందితో కలిసి వెళ్లి వాగులు ప్రవహిస్తున్న కల్వర్టు ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా కలకోట రాళ్లవాగుపై వరద నీరు పొంగి ప్రవహిస్తున్న కల్వర్టును పరిశిలించారు, అటుగా ప్రయాణం చేసే కలకోట రాయన్నపేట ప్రయాణికుల రాకపోకలు బంద్ చేసిన్నట్లు తెలిపారు. అనంతరం చిన్నబీరవల్లి గ్రామ పెద్దబీరవల్లి గ్రామ ఈశాన్య రోడ్డు వద్ద పొంగి ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించారు. వరదలు తగ్గుముఖం పట్టేవరకు స్థానిక గ్రామాల ప్రజల రాకపోకలు జరగకుండా పంచాయతీ ట్రాక్టర్లు అడ్డుగా ఏర్పాటు చేశారు. కావున ఆయా గ్రామాల ప్రజలు వరదలు తగ్గు ముఖం పట్టే వరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకన్న తెలిపారు.



# మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ని అసభ్యకరంగా తిట్టిన వ్యక్తి పై పోలీసులకు ఫిర్యాదు




**జనసముద్రం న్యూస్ ఆగస్టు28 కరీంనగర్ జిల్లా గంగాధర**

చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ 2018 నుండి 2023 వరకు శాసనసభ్యులు గా పనిచేసారు తేదీ 26-8-25 రోజున గంగాధర మండల మధురానగర్ గ్రామానికి చెందిన మ్యాక వినోద్ అను వ్యక్తి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మా నాయకుడైనా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పై తీవ్ర అనుచిత వాక్యలు చేస్తూ అసభ్య పదజాలంతో తిట్టుతూ అబద్దపు ఆరోపణలో చేసి నానా భూతులు తిట్టినాడు కావున మా నాయకుడు సుంకే రవిశంకర్ పరువు ప్రతిష్టలకు భంగము కలిగే విధంగా తిట్టిన మ్యాక వినోద్ పై చట్టరీత్యా విచారణ చేసి మాకు న్యాయం చేయగలరని ఉప్పరమాల్యాల గ్రామానికి చెందిన సముద్రాల అజయ్ గురువారం రోజున గంగాధర పోలీస్ స్టేషనలో ఫిర్యాదు చేశారు వారి వెంట బీఆరెస్ నాయకులు లింగాల దుర్గయ్య,దోమకొండమల్లయ్య,జోగుసాగర్,గడ్డం స్వామీ, న్యాతరి శివ శంకర్, ఆదిమల్లు,అఖిల్,రాజకుమారు,కొలిపాక మల్లేశం,నగేష్ తదితరులు ఉన్నారు.

# పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ స్టీల్ బ్యాంకులను మహిళా సంఘాలకు పంపిణీ చేయడం జరిగింది

**చిగురుమామిడి జనసముద్రం న్యూస్ ఆగస్టు28,**

చిగురుమామిడి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల దగ్గర ఉన్న రైతు వేదికలో పొన్నం సత్తయ్య ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన స్టేట్ బ్యాంక్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారి సతీమణి శ్రీమతి పొన్నం మంజుల అక్క గారి ఆధ్వర్యంలో మండల%శీ% లోని ఉన్న మహిళా సంఘాల ద్వారా స్టీల్ బ్యాంక్ ని 17 గ్రామాలకు సంబంధించిన మహిళా సంఘాలకు పంపిణీ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా మంజుల అక్క గారు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత హుస్నాబాద్ నియోజకవర్గాన్ని తీర్చి దిద్దేందుకు పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారు మహిళా సంఘాల ద్వారా ప్రతి గ్రామంలో స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసి ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు.. ప్లాస్టిక్ వాడటం వలన అనేక రకాల క్యాన్సర్ సంబంధించిన వ్యాధులు వస్తున్నాయి కారణంగా చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత చిగురుమామిడి



మండలం లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంజులఅక్కగారు అన్నారు అలాగే చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో పొన్నం సత్తయ్య ట్రస్ట్ ద్వారా స్టీల్ బ్యాంకు ను చిగురు మామిడి మండల లోని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసినందుకు సంతోషం వ్యక్తం ఆయన చెప్పారు.. పాల్గొన్న అధికారులు ఎంపీడీవో మధుసూదన్ సార్, ఎమ్మార్వో రమేష్ సార్, సమైక్య మహిళ అధ్యక్షురాలు రజిత గారు, మల్లేశం సార్ గారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పోలు సప్న, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కాంతాల మైపాల్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు పొన్నం సంపత్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని వేణుగోపాల్, మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్, సివిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పూదరి వేణుగోపాల్ గౌడ్, ఇనుగాల శ్రీనివాసరెడ్డి, ఎలగందుల లక్ష్మణ్, శివకుమార్, సంపత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సంపత్ యాదవ్, వంగ కనకయ్య, తేలు వెంకన్న, నరారు రాజయ్య, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, సుద్దాల ప్రవీణ్, వంగర మల్లేశం,చిట్టి మల్ల శ్రీనివాస్, పిచ్చిమంట్ల జగన్ గౌడ్, మండల యువజన ఉపాధ్యక్షుడు రాణా ప్రతాప్ సింగ్, గట్టు ప్రశాంత్, యువజన మండల ప్రధాన కార్యదర్శి జిల్లెల రమేష్, షరీఫ్,భగవాన్ ప్రసాద్, ఖాతా తిరుపతి, చారి, దేవేందర్ రెడ్డి, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# గ్రామపంచాయతీ నోటీస్ బోర్డు నందు ఫోటో ఓటర్ల ముసాయిదా జాబితా





**బోనకల్, మధిర నియోజవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, ఆగస్టు 28:**

గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు 2025ను పురస్కరించుకొని బోనకల్ ఎంపీడీవో ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీచేసిన నోటిఫికేషన్ప్రకారం గురువారం అనగా ది.28.8.2025 న బోనకల్లు మండలములోని 22 గ్రామ

పంచాయతీలలో, మండల పరిషత్ కార్యాలయము, బోనకల్లు నందు వార్డుల వారిగా గ్రామ పంచాయతీ ఫోటో ఓటర్ల ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలను సంబంధితను గ్రామ పంచాయతీ కార్యదర్శుల అధ్యర్యములో గ్రామ పంచాయతీ నోటీసు బోర్డుల నందు ప్రచురణ చేయనైనది. మండల పరిషత్ కార్యాలయము నందు ఎంపీడీవో, సిబ్బంది ఆధ్వర్యములో నోటీసు బోర్డు నందు ప్రచురణ చేయనైనది. ఇట్టి ప్రచురణ చేసిన ఫోటో ఓటర్ల జాబితాలపై, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలపై గ్రామ ప్రజలకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ది.30.08.2025 వరకు సంబంధిత గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులకు లిఖిత పూర్వకముగా తెలియచేయ వలసినదిగా కొరడమైనది.

# జన్నారం మండల కేంద్రంలో ఉన్న సమస్యలన్నింటిని వెంటనే తీర్చాలన్న ఖానాపూర్ఎమ్మెల్యే

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి**
**జన్నారం మండలంఆగస్టు 28**

గురువారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రం లోని ఎంపీడీవో ఆఫీసులో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాలన్ని నీటితో నాన్న ఇబ్బందులు పడుతున్నారని ఏ గ్రామంలో సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని వారు అన్నారు అనంతరం సమిష్ట సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రోటి గూడ గొండుగూడ రోటి గూడ తపాలాపూర్ చింతగూడ లోత్వొర్రే బ్రిడ్జిలు కావచ్చు మరియు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు



కావచ్చు రోడ్లు కావచ్చు కరెంటు సమస్యలు ఉన్న నీటి సమస్యలు ఉన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించుకోవాలని ఒకవేళ అధికారులు మీరు సమాచారం ఇచ్చిన వెంటనే పట్టించుకోకుండా ఉంటే తమరికి తెలుపాలని అన్నారు పెండింగ్లో ఉన్న అన్ని పనులను వెంటనే వర్షాలు కురవడం ఆగడంతోనే పనులన్నింటినీ వేగవంతం చేసి ప్రజలకు ఎలాంటి సమస్యలు కలగకుండా చూడాలని లేనియెడల ఏ అధికారి నైనా వదిలే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram